RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 141 గురువారం, నవంబర్ 12, 2026, పేజీలు - 12 వెల : 2/-

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు

ఉపాధి అవకాశాలు లభిస్తాయి

- రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 11: మూసీ రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

మూసీని అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయడమే కాకుండా నైట్ ఎకానమీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు.

హైదరాబాద్ నగర గత వైభవాన్ని ముఖ్యమంత్రి వివరిస్తూ ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీని తిరిగి పునరుద్ధరించడం కోసం అడుగులు వేశామని చెప్పారు. దేశ విదేశాల నుంచి సందర్శకులు వచ్చేలా రివర్ ఫ్రంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ శాఖ హైదరాబాద్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పండిత్ నెహ్రూ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. విద్యా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ కాలంలోనే దేశంలో ఐఐటీల స్థాపనకు శ్రీకారం చుట్టబడిందని గుర్తుచేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ హయాంలోనే దేశంలో విద్యా విధానానికి రూపకల్పన చేసి, ప్రముఖ మిగతా 2లో...





సోనియా గాంధీ ఆత్మకథను

సినిమాగా తెరకెక్కిస్తా



సంగారెడ్డి, నవంబర్11: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ సోనియాగాంధీ ఆత్మకథ (బీ లాంగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్) ఆధారంగా తెలుగులో సినిమా తెరకెక్కిస్తానని తెలంగాణ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు టి. జగ్గారెడ్డి వెల్లడించారు. అందుకు నగదు సిద్ధం చేసుకోవాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డిలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సోనియాగాంధీ జీవిత చరిత్రని సినిమాగా చూపించాలని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా, రాహుల్, ప్రియాంక గాంధీలకు తల్లిగా ఆమె జీవితాన్ని సినిమాలో చూపిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. సోనియాగాంధీది ఓ విజయవంతమైన రాజకీయ జీవితమని ఆయన అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తానని ప్రకటించారు. ఈ సినిమాకి సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ప్రొడ్యూసర్లని చెప్పారు. ఈ సినిమా కోసం ఓ కమిటీ వేసి.. ప్రక్రియను ప్రారంభిస్తానని పేర్కొన్నారు.దేశంలో సోనియాగాంధీకి ప్రత్యేక గుర్తింపు ఉందని జగ్గారెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీ, మిగతా 2లో...

'డబ్బులకు ఆశపడకుండా ఓటేయండి'

గ్రాడ్యుయేట్లకు కవిత పిలుపు



హైదరాబాద్, నవంబర్ 11:
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా మార్పు రావడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే మార్పు సాధ్య మన్నారు. మిగతా 2లో...

విద్యార్థుల ప్రయోజనాలే

లక్ష్యంగా సంస్కరణలు

- వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి విధానం...
- బోధన సిబ్బంది ప్రయోజనాలకు భంగం కలగనివ్వం
- విద్యా సంస్థల్లో మౌలిక వసతులకు పెద్దపీట
- యూనివర్సిటీ బోధనా సిబ్బంది నియామకాల ప్రక్రియ వేగవంతం
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్: విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా రెడ్డి తెలిపారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ నాణ్యమైన విద్యా బోధన మిగతా 2లో...

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై

టీజీ సీఎస్ సమీక్ష



హైదరాబాద్, నవంబర్ 11:
తెలంగాణ వేదికగా జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్- 2026లో పాల్గొనే క్రీడాకారులు, కోచ్‌లు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. బుధవారం సచివాలయం లో ఈ యూత్స్ గేమ్స్ నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఈ గేమ్స్‌కు దాదాపు 7 వేల మంది క్రీడాకారులు హాజరవుతారని వెల్లడించారు.క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 120 కోట్లు కేటాయించినట్లు తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు వివరించారు. ఇప్పటికే 11 స్టేడియాలు సిద్ధం చేశామని తెలిపారు. మరో 5 స్టేడియాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి క్రీడా వేదికకు అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రతి క్రీడా వేదిక వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, టాయిలెట్ల మిగతా 2లో...

భూ రీసర్వేను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి

- రైతులకు అవగాహన కల్పించి, భూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చొరవ చూపాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో, పారదర్శకంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

రీసర్వే పూర్తయిన తర్వాత భూ యజమానులకు ఏవైనా



అభ్యంతరాలు ఉంటే వాటిని తెలియజేసేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న మిగతా 2లో...

సంపాదకీయం

దక్షిణాదికీ విస్తరిస్తున్న ఎస్ఐఆర్ వ్యతిరేక నిరసనలు

- ఓటు హక్కుపై ఆందోళనలు.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమాలు ఎన్నికల జాబితాల సవరణలో పారదర్శకత ఏదీ?



భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య సాధనం ఓటు. అలాంటి ఓటు హక్కు విషయంలో ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర హక్కుల సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. తొలుత ఉత్తరాది రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు దారితీసిన ఈ ప్రక్రియ ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకూ విస్తరిస్తోంది. ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు భంగం కలగకూడదన్నదే నిరసనకారుల ప్రధాన డిమాండ్.**ఓటర్ల జాబితాల సవరణపై వివాదం**ఎన్నికల జాబితాల్లో నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి పలు చోట్ల నమోదైన ఓట్లు తొలగించడం ప్రజాస్వామ్య ఎన్నికల నిర్వహణకు అవసరమే. ఓటర్ల జాబితాలు తప్పులు లేకుండా ఉండటం ఎన్నికల సంఘం బాధ్యత. అయితే ఈ ప్రక్రియలో నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడటం అంతకంటే ముఖ్యమైనది. ఎస్ఐఆర్ ప్రక్రియలో పత్రాల పరిశీలన, వివరాల ధ్రువీకరణ, గణన ఫారాల పంపిణీ వంటి అంశాల్లో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తెలుసుకోవడం, అవసరమైన పత్రాలు సమర్పించడం, అధికారుల చుట్టూ తిరగడం సామాన్య ప్రజలకు భారంగా మారుతోందని పలువురు చెబుతున్నారు.**దక్షిణాదిలోనూ నిరసనల వెల్లువ**ఎస్ఐఆర్‌పై వ్యతిరేకత తెలంగాణలోనూ బలంగా వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లో పౌరసంఘాలు, ప్రజాస్వామిక సంస్థలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, సామాజిక కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఓటర్ల జాబితాల నుంచి అర్హులైన వారి పేర్లు తొలగించకూడదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించాలని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ ప్రాంతంలో వివిధ ప్రజాసంఘాలు మానవహారంగా ఏర్పడి తమ నిరసనను వ్యక్తం చేశాయి. ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత పాటించాలని కోరాయి. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కూడా విమర్శలు గుప్పించాయి.**తెలంగాణలో అందోళనలకు కారణలేమిటి?**తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి వంటి పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు పాత ఓటరు వివరాలు, నివాస మార్పులు, కుటుంబ సభ్యుల రికార్డులు, అవసరమైన పత్రాల సేకరణ సమస్యగా మారుతున్నాయి. ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లిన కార్మికులు, అద్దె ఇళ్లలో నివసించే పేదలు, మహిళలు, వృద్ధులు, నిరక్షరాస్యులు ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. చిరునామా మారినంత మాత్రాన ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి రాకూడదు. పత్రాలు సమర్పించలేకపోయినంత మాత్రాన అర్హులైన పౌరులను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం అన్యాయం అవుతుంది.**ఎన్నికల సంఘం బాధ్యత మరింత కీలకం**ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడంతో పాటు ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం దాని బాధ్యత. ఓటర్ల జాబితాల సవరణ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా వ్యవహరించాలి. ఏ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే అనుమానాలకు అవకాశం ఇవ్వకూడదు. ప్రతి ఓటరు తన పేరు జాబితాలో ఉందో లేదో సులభంగా తెలుసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. పేర్లు తొలగించే ముందు సంబంధిత వ్యక్తులకు తగిన సమాచారం ఇవ్వాలి. అభ్యంతరాలు తెలిపేందుకు, అవసరమైన పత్రాలు సమర్పించేందుకు తగిన సమయం కల్పించాలి. అధికారుల తప్పిదాల వల్ల అర్హులైన ఓటర్లు నష్టపోకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలి.**పేదలు, వలస కార్మికులపై అదనపు భారం**ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యంత ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నది సామాన్య ప్రజలే. రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు ఒకరోజు పని మానేసి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తే వారి కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడుతుంది. వలస కార్మికులు తరచూ నివాస ప్రాంతాలు మారుస్తుంటారు. మహిళలకు వివాహం తర్వాత చిరునామా మారడం సాధారణం. వృద్ధుల వద్ద పాత పత్రాలు అందుబాటులో లేకపోవచ్చు. దివ్యాంగులు, నిరుపేదలు కార్యాలయాలకు వెళ్లడం కూడా కష్టంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇంటి వద్దే సేవలు అందించే విధానాన్ని బలోపేతం చేయాలి. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా సులభతరమైన ధ్రువీకరణ పద్ధతులు అమలు చేయాలి.**రాజకీయ వివాదంగా మారకూడదు**ఎస్ఐఆర్‌పై రాజకీయ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ అంశం రాజకీయ వివాదంగా మారుతోంది. కొందరు నేతలు ఈ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తోందని విమర్శిస్తుండగా, మరోవైపు ఓటర్ల జాబితాల ప్రక్షాళన అవసరమని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరికాదు. ఎన్నికల జాబితాల ప్రక్షాళన అవసరమే అయినప్పటికీ, దాని పేరుతో ఏ ఒక్క అర్హుడి ఓటు హక్కు తొలగిపోకూడదు. ఎన్నికల సంఘం తన నిర్ణయాలను ప్రజలకు స్పష్టంగా వివరించి అనుమానాలను నివృత్తి చేయాలి.**ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది**భారత రాజ్యాంగం ప్రతి అర్హ పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. కులం, మతం, భాష, ప్రాంతం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుంది. ఓటు ద్వారా ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకోవడమే కాకుండా పాలకుల పనితీరుపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అలాంటి హక్కు విషయంలో నిర్లక్ష్యం జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గుతుంది. ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంతో పాటు ప్రభుత్వాలపైనా ఉంది.**పారదర్శకతతోనే ప్రజల్లో విశ్వాసం**ఎస్ఐఆర్ ప్రక్రియపై నెలకొన్న అనుమానాలను తొలగించేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి. ఓటర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలి. పేర్లు తొలగించడానికి అనుసరించే ప్రమాణాలను బహిరంగంగా ప్రకటించాలి. తొలగించిన పేర్ల వివరాలు, వాటికి గల కారణాలను సంబంధిత ఓటర్లకు తెలియజేయాలి. ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రాజకీయ పార్టీలు, పౌరసంఘాలు, ప్రజాసంఘాలతో చర్చించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.

(మొదటి పేజీ తరువాయి)

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు

విద్యా సంస్థల స్థాపనకు పునాదులు వేశారని, తద్వారా దేశ కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించారని తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో విద్య ఒక్కటే సరిపోదని, ప్రపంచ వ్యాప్తంగా స్కిల్స్ ఉన్నవారికే ప్రాధాన్యత దక్కుతోందని వివరిస్తూ మారుతున్న కాలానికి



అనుగుణంగా యువత స్కిల్స్‌ను అందిపుచ్చుకోవాలన్న లక్ష్యంతో ఐటీఐలను ప్రభుత్వం ఏటీసీలుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. దేశ జనాభాలో 15 శాతం ఉన్న మైనారిటీ వర్గాలు కూడా ప్రగతి సాధించినప్పుడే దేశం ముందడుగు వేస్తుందని వివరించారు. మైనారిటీల్లో పేదరికం తొలగించాలన్న ఉద్దేశంతో సచార్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 4 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్ గారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ , వి హనుమంతరావు , ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , అనిల్ కుమార్ యాదవ్ , ఎ+వీ=ఙ×ూ వైస్ చైర్మన్ ఢ ప్రెసిడెంట్ ఫహీం ఖురేషీ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

సోనియా గాంధీ ఆత్మకథను

రాజీవ్ గాంధీలు దేశం కోసం చేసిన ప్రాణత్యాగాలను దగ్గరుండి చూశారని వివరించారు. సముద్రం ఎంత లోతో.. అంతటి రాజకీయ వ్యవస్థతో కాంగ్రెస్ పార్టీ కూడుకుని ఉందని చెప్పారు. సోనియాగాంధీకి ప్రధాని కుర్చీపై వ్యామోహం లేదని అన్నారు. భర్త రాజీవ్ గాంధీ మరణించిన తర్వాత ప్రధాని అయ్యే అవకాశం ఉన్న పీవీ నరసింహారావును ఆ పదవికి సోనియా గాంధీ ఎంపిక చేశారని గుర్తు చేశారు.యూపీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానిగా సోనియా గాంధీ ఉండాలని అందరూ కోరారని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆమె మాత్రం డాక్టర్ మన్మోహన్ సింగ్‌ని ప్రధాన మంత్రిని చేశారని చెప్పారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న సోనియా గాంధీ వదులుకున్నారని.. అది ఓ చరిత్ర అని పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రయోజనాలే

ద్వారా, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. విద్యా శాఖపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఉన్న ప్రగతిని అధికారులు వివరించారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలని సీఎం ఆదేశించారు. 12వ తరగతి వరకు విద్యార్థులను భాషా, సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. 12 వ తరగతి తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని అందులోని నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలన్నారు.

పదో తరగతి తర్వాత విద్యార్థులు ఎక్కువ మంది చదువు మానేస్తున్నారని , అందులో అత్యధికులు బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 12వ తరగతి వరకు కొనసాగింపు ఉన్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో డ్రాపౌట్స్ సంఖ్య చాలా స్వల్పంగా ఉంటోందన్నారు. దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విధానమే అమల్లో ఉందన్నారు. విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూనియర్ కళాశాలల్లోని లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ, రిటైర్‌మెంట్ బెనిఫిట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని సీఎం అన్నారు. ఆయా వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూళ్లను పూర్తి వసతులతో నిర్మించడానికి అవసరమైన కార్యాచరణ వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వాటి నిర్మాణాలకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని సీఎం తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్స్ స్కూళ్లలో మరుగుదొడ్లు నిర్మించాలని, వాటికి పూర్తి స్థాయిలో నీటి వసతి కల్పించాలని సీఎం ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణ పురోగతిపై సీఎం సమీక్షించారు.ూ××నా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయా స్కూళ్లలో ల్యాండ్ స్కేపింగ్ ఏర్పాటు, ఇంటీరియర్, డిజిటల్ పరికరాలు, క్రీడా పరికరాలు, కిచెన్ సామగ్రి సేకరణకు సంబంధించి అత్యుత్తమ సంస్థలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదశలోనూ నాణ్యతలో రాజీపడొద్దని సూచించారు. క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న స్కూళ్ల నిర్మాణ ప్రగతిపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐటీఐలను ఏటీసీలుగా అప్డేట్ చేసిన తర్వాత విద్యార్థుల నమోదు పెరగడంతో పాటు వాటిలో శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగాలు లభించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాలిటెక్నిక్‌ల అప్‌డేట్‌కు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో శాఖపరమైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ఇతర ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఈ విషయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ అఖిలాష అభినవ్, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, టీజీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేను కలెక్టర్లు

అవకాశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత గ్రామాల్లో చాటింపు నిర్వహించాలని అలాగే కలెక్టర్లు తప్పనిసరిగా ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.రెవెన్యూ రికార్డుల్లో నమోదైన భూమి విస్తీర్ణం ఎంత? రీసర్వే అనంతరం గుర్తించిన విస్తీర్ణం ఎంత? అనే వివరాలను భూ యజమానులకు తక్షణమే తెలియజేయాలని ఆదేశించారు. భూ యజమానులకు ఎలాంటి సందేహాలు, అపోహలు లేకుండా సర్వే ప్రక్రియపై పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు.

పాలేరు నియోజకవర్గంలో 141 రెవెన్యూ గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా రీసర్వే

పాలేరు నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, నియోజకవర్గ పరిధిలోని మొత్తం 141 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలు, రెండు రోవర్లను సమకూర్చినట్లు తెలిపారు. ప్రస్తుతం 708 రోవర్లతో సర్వే కొనసాగుతోందని, మరో వారం రోజుల్లో అదనంగా 400 రోవర్లను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, సర్వే శాఖ అధికారులతో రీసర్వే, హౌసింగ్ అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

క్షేత్రస్థాయి అధికారుల సూచనలతో ఎస్ఓపీలో మార్పులు

రీసర్వే నిర్వహణకు ప్రభుత్వం ఇప్పటికే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) జారీ చేసిందని మంత్రి తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఎస్ఓపీని సక్రమంగా అమలు



చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భిన్నమైన పద్ధతులు అనుసరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.క్షేత్రస్థాయి అధికారుల అనుభవాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎస్ఓపీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసి మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలు చూపేలా మార్గదర్శకాలను రూపొందిస్తామన్నారు.

రెవెన్యూ--ఫారెస్ట్ భూ సరిహద్దుల నిర్ధారణపై ప్రత్యేక దృష్టిలి

రెవెన్యూ, ఫారెస్ట్ భూముల సరిహద్దుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఇరు శాఖల అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిహద్దులను నిర్ధారించాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

సర్వేలో నల్గొండ, ఖమ్మం జిల్లాలకు అభినందనలు.. నిజామాబాద్‌పై అసంతృప్తి

రీసర్వే నిర్వహణలో మంచి ప్రతిభ కనబరుస్తున్న నల్గొండ, ఖమ్మం జిల్లా కలెక్టర్లను మంత్రి అభినందించారు. అదే సమయంలో నిజామాబాద్ జిల్లాలో రీసర్వే జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరును మెరుగుపరుచుకొని నిర్దేశిత లక్ష్యాల మేరకు సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అర్హులైన పేదలకు త్వరితగతిన లబ్ధి చేకూర్చాలని మంత్రి ఆదేశించారు. వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, హనుమకొండ జిల్లాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అవసరమైన భూములను తక్షణమే గుర్తించి, సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు.రీసర్వే, గృహ నిర్మాణం, 22ఎ భూముల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వేగం, పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై

పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు మరో 5 జిల్లాలు.. హన్మకొండ, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లో ఈ ఖేలో ఇండియా పోటీలు నిర్వహిస్తున్నామని సీఎస్ సంజయ్ జాజు తెలిపారు.

'డబ్బులకు ఆశపడకుండా ఓటేయండి'



త్వరలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని తెలిపా రు. 4 కోట్ల మందిలో 80 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని చెప్పారు. అయితే 80 లక్షల్లో 10 లక్షల మంది కూడా నమోదు చేసుకోలేదన్నారు.ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కవిత కోరారు. వారి ఓటుతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 8 మంది యువ ఎంపీలు ఉంటే ఒక్కరే పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేనివారు ఉన్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ రూ.200 కోట్లు ఖర్చు చేసి ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ఆరోపించారు. యువత డబ్బులకు అమ్ముడు పోకుండా ఓట్లు వేయాలని సూచించారు.77 నియోజకవర్గాల్లో ఈ ఎన్నికలు జరుగుతున్నాయని.. నేటి నుంచి అధికారికంగా ప్రచారాన్ని ప్రారంభించినట్లు కవిత వెల్లడించారు. టీఆర్ఎస్ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది యుద్ధరంగంలో దింపుతున్నామని చెప్పారు. కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికల్లో ముందుకు వెళ్తామని వెల్లడించారు. టీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం అధికారిక గుర్తింపు ఉందన్నారు. కొన్ని అభ్యంతరాలు వచ్చాయని.. వాటికి సంబంధించిన సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని కవిత పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార విందును ప్రారంభించిన గ్రామ సర్పంచులు ప్రధానోపాధ్యాయులు



నవంబర్ 11 కొల్చారం మండలం (ప్రజాబలం): ప్రతినిధి : ప్రభుత్వం చేపట్టిన పథకాలలోప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే నేపథ్యంలో ఉదయం పాఠశాలలకు రాగానే విద్యార్థులకు అల్పాహార విందు ఏర్పాటు చేయాలని ధోరణితో గుర్తించి దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు.అత్యవసరమని గుర్తించి అల్పాహారం విద్యార్థులకు అందించాలని ప్రభుత్వ పాఠశాల యాజమాన్యానికి బాధ్యత అప్పగించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామ దుబ్బ గళ్ళ స్వామి మరియు నాయిని జలాల్పూర్ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ ఆధ్వర్యంలో ఈ అల్పాహార విందును ఉపాధ్యాయుల,విద్యార్థుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామేశ్వర ప్రసాద్, ప్రవీణ్ ,సిద్దయ్య, ఉపాధ్యాయులు యశోద ఉపసర్పంచులు సిద్ధిరాములు, వెంకట నరసింహులు, మండల నాయకులు గంపల లక్ష్మయ్య, కురుమ యాదగిరి, కొంగోడు అంగన్వాడి టీచర్ మంజుల, పంచాయతీ కార్యదర్శులు నగేష్, మౌనిక, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ,వార్డు మెంబర్లు దగ్గు దుర్గయ్య, రమేష్, నాయకులు గొల్ల పాండరి , సాలె ఏగొండ, ప్రభుదాస్ తదితరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

30 రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరావాదిక సమ్మె డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించాం



- ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకురాలు సత్యవతి

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 ఏటూరు నాగారం :తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులుగా పనిచేస్తున్న 17వేల మంది ఉద్యోగులు 20 సంవత్సరాల నుంచి నాన్న కష్టాలు పడి రోగులకు సేవలందించిన తరుణంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి చాలీచాలని వేతనంతో జీవనం గడుపుతున్నామని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వాలు జీతాలు పెంచి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేసి సమాన పనికి సమాన వేతనం కూడిన వేతనం అందజేయాలని మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అందచేయాలని జీవో 60 ప్రకారము పెరిగిన జీతాలు వెంటనే అందజేయాలని కోరారు భారతదేశంలో ఏడు రాష్ట్రాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తూ అన్ని క్యాడర్ల ఉద్యోగులను పర్మినెంట్ చేసి హెల్త్ కార్డులు అందజేశారు అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తూ పెరిగిన జీతాలు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతి ఉద్యోగునికి హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గంగాధర్ సుమలత మానస సంధ్య మౌనిక శ్యామల సౌజన్య గంగ భవాని సత్యవతి కౌసల్య మురళి సుశీల యశోద రాజేష్ దేవరాజ్ కృష్ణ మురళి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

ట్రయాథ్లాన్‌లో ప్రతిభ చాటిన నిఖిల్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11:బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నిఖిల్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన నిఖిల్ గోవాలో ఇటీవల నిర్వహించిన ఐరన్‌మ్యాన్ 70.3 ట్రయాథ్లాన్ పోటీల్లో 1.9 కిలోమీటర్ల ఈత, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి సత్తా చాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. నిఖిల్ సాధించిన విజయం జిల్లాలోని యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11కలెక్టరేట్ : బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత తొలి విద్యా శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యావకాశాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ విద్య ప్రాముఖ్యతను గుర్తించాలని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, సామరస్యం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి బి. రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి, పరిపాలన అధికారి రాజ్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 ఏటూరునాగారం :ఏటూరు నాగారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్. వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ --- స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థ పునాదులను బలోపేతం చేయడంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యతోనే సమాజ వికాసం మరియు దేశాభివృద్ధి సాధ్యమవుతాయని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, విద్యార్థులలో విద్యా దృక్పథాన్ని పెంపొందించడానికి, దేశ విద్యా విధాన మూలాలు మరియు మౌలానా ఆజాద్ ఆశయాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది మొక్కను నాటారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ కళాశాల ఆవరణాన్ని శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా. పి. జ్యోతి , ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, అధ్యాపకులు , జీవవేణి, సంపత్, శ్రీధర్, రమేష్,భాస్కర్,శేఖర్, భావన, శ్రీకాంత్, ప్రశాంతి, సుమలత, నాన్-టీచింగ్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆధ్వర్యంలో

- ఆందోల్ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా



నవంబర్ 15, ఆదివారం : అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలుకల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గంలోమెగాజాబ్ మేళా నిర్వహించనున్నారు.ఈనెల15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు (జే ఎన్ టియు) కళాశాల, సుల్తాన్‌పూర్, చౌటకూరు, మండలం వేదికగా జాబ్ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలుక ల్పించనున్నారు. 10వ తరగతి నుంచి పై చదువులు చదివిన అభ్యర్థులు అర్హులు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవచ్చు.నెల జీతం: 19,288,పని ప్రదేశం: కొంగర కలాన్, కేకే పార్క్, హైదరాబాద్, విధులు: రొటేషనల్ షిఫ్ట్ విధానంవారానికి ఒకరోజు సెలవు ఉచిత భోజనం, ఉచిత రవాణా సదుపాయంఅభ్యర్థులు తీసుకురావాల్సినపత్రాలు1. ఆధార్ కార్డు2. పాన్ కార్డు 3 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు 4. బ్యాంక్ పాస్‌బుక్ 5. విద్యార్హత సర్టిఫికెట్లు,అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు: రాధిక -- 9059618521 నవీన్ -- 9398946830 మూర్తి -- 7842461759 ఈ నంబర్లకు సంప్రదించండి, గమనిక: నవంబర్ 15, 2026 ఆదివారం.

భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి

- ఈవీఎం గోదాంను నెలవారీ తనిఖీ చేసిన
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11ములుగు : బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాం సీల్‌ను పరిశీలించిన కలెక్టర్, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. గోదాం వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా 24 గంటల పాటు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. భద్రతా విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

- పంటల మార్పిడి, నీటి సంరక్షణపై అధికారుల సూచనలు

కొల్చారం, నవంబర్ 11 (ప్రజాబలం): ప్రతినిధి :ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కొల్చారం మండలంలోని వెంకటాపూర్, వాసురం తండా గ్రామపంచాయతీలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించి రైతులకు పంటల మార్పిడి, నీటి సంరక్షణ, వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్వేత కుమారి మాట్లాడుతూ.. భూగర్భ జలమట్టం తగ్గుతున్న నేపథ్యంలో నీటి లభ్యతను బట్టి తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, అలసంద, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అనుకూలమైన భూముల్లో ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కూరగాయల సాగు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా మాట్లాడుతూ.. మాట్లాడుతూ వి జి బి రామ్ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, గ్రామస్థాయిలో సోక్‌పిట్స్, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని సూచించారు.



మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ ప్రతి ఇంటి నీటి కనెక్షన్‌కు ఆన్--ఆఫ్ వాల్వ్ ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించాలని, వృథాను అరికట్టాలని కోరారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఓ, ఏపీఓ, మిషన్ భగీరథ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు లక్ష్మి, వినోద్ నాయక్ ఉపసర్పంచులు రమావత్ సంతోష సుధాకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి, నీటి పొదుపు పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.

తెలంగాణ వంటిల్లు నూతన రెస్టారెంట్ ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11ఏటూరు నాగారం :రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ వంటిల్లు రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి కుమారుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు వారు నూతనంగా ప్రారంభిస్తున్న వ్యాపారంలో నాణ్యత లోపించకుండా ఉన్నతంగా రాణించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు
వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,ప్రజా
ప్రతినిధులు చైర్మన్లు, డైరెక్టర్లు,
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చెరకు రైతులకు అండగా నిలవాలి



- టన్నుకు రూ.4,500 మద్దతు ధర ప్రకటించాలి
- చెరకు శాఖ కమిషనర్‌కు ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ వినతి

జహీరాబాద్, నవంబర్ 11 ప్రజాబలం ప్రతినిధి: చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర చెరకు శాఖ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో సుమారు 49,592 ఎకరాల్లో చెరకు సాగు జరుగుతుండగా, ఏటా 12,39,800 మెట్రిక్ టన్నుల చెరకు ఉత్పత్తి అవుతోందని తెలిపారు. గత మూడేళ్లుగా స్థానిక చక్కెర కర్మాగారం మూతపడటంతో చెరకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పండించిన పంటను కోత కోసి విక్రయించుకునేందుకు సరైన అవకాశాలు లేక రైతులు నష్టపోతున్నారని వివరించారు. చెరకు రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాలంటే టన్నుకు రూ.4,500 మద్దతు ధర నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి రీ-సర్వేలి

- రైతుల సమక్షంలోనే భూముల సరిహద్దుల నిర్ధారణ
- రీ-సర్వేతో భూ రికార్డుల ఆధునీకరణ కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 11: భూ రికార్డులను ఆధునీకరించి, భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రైతులకు తమ భూములపై స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. బుధవారం కీసర మండలం బోగారం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సులో ఆయన పాల్గొని రైతులు, గ్రామస్థులకు సర్వే ప్రక్రియపై వివరించారు. 1954 నాటి పాత సర్వే రికార్డులను సేకరించి, ప్రస్తుత రీ-సర్వే వివరాలతో సరిపోల్చి భూ రికార్డులను నవీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. శాటిలైట్ సాంకేతికత ఆధారంగా ప్రతి భూభాగాన్ని ఖచ్చితమైన భౌగోళిక కో-ఆర్డినేట్లతో గుర్తించి, ప్రత్యేక డిజిటల్ నంబర్ కేటాయించి రికార్డుల్లో నమోదు చేస్తామన్నారు. తొలుత గ్రామ పొలిమేరలు, గ్రామ పరిధిలోని భూభాగాలు, చెరువులు, ప్రభుత్వ భూములు, పట్టా భూములను స్పష్టంగా వర్గీకరించి సరిహద్దులను నిర్ధారిస్తామని వివరించారు.ఏ రోజు ఏ సర్వే నంబర్లలో కొలతలు చేపడతారో రైతులకు ముందుగానే నోటీసుల ద్వారా తెలియజేస్తామన్నారు. రోజుకు సుమారు 30 నుంచి 40 ఎకరాల వరకు సర్వే నిర్వహించి, నెల రోజుల్లో ఒక గ్రామంలో రీ-సర్వే పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రీ-సర్వే సమయంలో రైతుల సమక్షంలోనే భూములకు నాలుగు వైపులా హద్దులు గుర్తిస్తామని, సరిహద్దు వివాదాలు లేదా భూముల పొజిషన్‌లో తేడాలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య భూముల పంపిణీకి సంబంధించి భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఒకే సర్వే నంబర్ పరిధిలోని రైతులందరూ హాజరైతే భూముల వివరాల్లో తప్పులు, అపోహలకు తావుండదని పేర్కొన్నారు. సర్వే సమయంలో పరిష్కారం కాని సమస్యలపై అనంతరం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రీ-సర్వే జరిగే సమయంలో సంబంధిత సర్వే నంబర్‌కు చెందిన పట్టాదారులందరూ తప్పనిసరిగా ప్రత్యక్షంగా హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పట్టాదారులు అందుబాటులో లేకపోతే వారి కుటుంబ సభ్యులు హాజరై భూములను చూపించవచ్చన్నారు. గ్రామసభకు హాజరైన వారు ఈ సమాచారాన్ని ఇతర రైతులకు కూడా తెలియజేసి రీ-సర్వే విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీఓ, సర్వే ఆఫ్ ల్యాండ్స్ అదనపు డైరెక్టర్, కీసర తహసీల్దార్, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ ఎస్ హై స్కూల్ ను సందర్శించి టీచర్లతో పాటు విద్యార్థుల సమస్యలు మధ్యాహ్న భోజన వర్కర్స్ ల సమస్యలను అడిగి తెలుసుకున్న





ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు : గౌరవ మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు పైడకుల అశోక్ సూచన ప్రకారం ఈ రోజు మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ను ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు సందర్శించి హెచ్ఎం మరియు కన్నాయిగూడెం ఎంఈఓ సాంబశివరావు గారిని టీచర్స్ ను కలిసి స్కూల్లో సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను కలసి వారితో మాట్లాడి, మధ్యాహ్న భోజన వర్కర్స్ తో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొని రాగలరని తెలియపరిచినారు. విద్యార్థులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యార్థులకు హాస్టల్లో గాని స్కూల్లలో గాని కాస్మోటిక్ చార్జీలపై సంతోషాన్ని వ్యక్తం చేసినారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఇబ్బందులు లేవని టీచర్స్ కొరత కూడా లేదని తెలియ జేసినారుఈ కార్యక్రమంలో చిన్న బోయినపల్లి మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు

తుల్జాపూర్ భవాని మాత అమ్మవారి దర్శనంలో, నీలి వెంకట్ రామ్, కుటుంబం



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం తుల్జాపూర్ భవాని మాత అమ్మవారి పూజ కార్యక్రమంలో నీలి వెంకట్ రామ్ కుటుంబశీ అమ్మవారిని ప్రేమ అనురాగాలతో భయభక్తులతో భక్తి శ్రద్దలతో మా ఇంటి దైవం మా తుల్జా భవాని అమ్మగారి ఆశీస్సులు మా కుటుంబం పైన సదాకాలము ఉండాలని అమ్మవారీ ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మా కుటుంబం అమ్మవారి సన్నిధిలో అమ్మవారి కావుదలలో మా పిల్లలకు మంచివిద్య ఆరోగ్యం సిరిసంపదలు ప్రేమానురాగాలు ఆప్యాయతలు కలిసిమెలిసి ఉండే మంచి మనసు అమ్మవారి దయచేయాలని మా కుటుంబాన్ని మా గ్రామాన్ని మా మండల ప్రజలందరిని కూడా ఆశీర్వదించాలని నీలి వెంకట్రాం బ్రదర్ నీలి శ్రీకాంత్ తెలిపారు

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



- సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

జహీరాబాద్, నవంబర్ 11 ప్రజాబలం ప్రతినిధి: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మే నెల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. పలు మార్లు అధికారులకు విన్నవించినా వేతనాలు చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. వేతనాల చెల్లింపులో జాప్యానికి కారణమైన అకౌంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యశోదమ్మ, మోహన్, సిద్ధమ్మ, కాంతమ్మ, పాండు, తుకారాం, చంటి, అంబదాస్ తదితరులు
పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ



- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- కుంజ సూర్య
- తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ,

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 మంగపేట : బుధవారం మంగపేట మండలంలో పూరేడుపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కొప్పుల విజయలక్ష్మి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి తెలంగాణ యువజన సెక్రెటరీ కుంజ సూర్య పరామర్శించారు తదనంతరం మంగపేట మండలం శనిగకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంజా పూర్ణచందర్ గారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన కుంజ సూర్య అన్న కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు తదనంతరం మంగపేట మండలం మొట్ల గూడెం గ్రామానికి చెందిన కుడుముల శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కుంజ సూర్య వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో మంగపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేట్టిపల్లి వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అయ్యోరి యానయ్య, భద్రాచలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పూజారి సురేంద్రబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి యూత్ కాంగ్రెస్ ఎర్ర నరేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జంగం భానుచందర్, మండల కోశాధికారి చాదా మల్లయ్య, మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎర్రంగాని సురేష్, డైరెక్టర్ బోడ బురయ్య, మండల అధికార ప్రతినిధి తాతినేని హరికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, మండల సీనియర్ నాయకులు లక్ష్మీపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు
బూర్గుల సతీష్ తదితరులు
పాల్గొన్నారు

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అక్షర అభినందించిన

- ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు




ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 ఏటూరు నాగారం :ఏటూరు నాగారం సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్న టి అక్షర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలలో అండర్-14 విభాగంలో హైజంప్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.ఈ సందర్భంగా టి .అక్షరను ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు అభినందించారు. వీరితో పాటు కోచ్ కె. భావన, వ్యాయామ
ఉపాధ్యాయులు రాజు
తదిత రులు అభినందించారు.

తండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆర్యవీర్ సెహ్వాగ్



భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ అండర్-19 ఆసియా కప్‌లో అదరగొట్టాడు. యూఏఈతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఏకంగా 160 పరుగులు చేసి తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. మ్యాచ్‌కు ముందు భారీ స్కోరు చేస్తానని మాటిచ్చానని, ఇప్పుడు దాన్ని నెరవేర్చానని చెప్పాడు. అంతేకాదు.. తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని వెల్లడించాడుతండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆర్యవీర్యూఏఈతో జరిగిన గ్రూప్-ఏ చివరి మ్యాచ్‌లో ఆర్యవీర్ ఆరంభంలో చాలా నెమ్మదిగా ఆడాడు. పిచ్‌పై బంతి కొంత తిరుగుతుండటంతో ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. మొదట్లో డాట్ బాల్స్ ఎక్కువైనా వాటి గురించి ఆందోళన చెందలేదని చెప్పాడు. 40 ఓవర్లకు పైగా క్రీజులో ఉండి భారీ స్కోరు చేయాలని ముందే నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. తన తండ్రికి ఇచ్చిన మాటను నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నాడు.168 బంతుల్లో 160 పరుగులుఆర్యవీర్ తన ఇన్నింగ్స్‌లో 168 బంతులు ఎదుర్కొని 17 ఫోర్లు, 7 సిక్సర్లతో 160 పరుగులు చేశాడు. 131 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న అతడు.. ఆ తర్వాత బ్యాటింగ్ వేగం పెంచాడు. ముఖ్యంగా చివరి 50 పరుగులను వేగంగా సాధించి ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. వికెట్ పడకుండా క్రీజులో నిలబడటంతో పాటు చెత్త బంతులను వదలకుండా శిక్షించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు.వినీత్‌తో కలిసి భారీ భాగస్వామ్యంటాస్ గెలిచిన యూఏఈ తొలుత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ 17 పరుగులకే వెనుదిరిగినా.. ఆర్యవీర్ తన ఆటను కొనసాగించాడు. మరో బ్యాటర్ వీకే వినీత్‌తో కలిసి రెండో వికెట్‌కు 193 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వినీత్ 69 బంతుల్లో 67 పరుగులు చేశాడు. వీరిద్దరి అద్భుత ఆటతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది.70 పరుగుల తేడాతో గెలిచిన భారత్భారత్ నిర్దేశించిన 310 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో యూఏఈ 239 పరుగులకే ఆలౌటైంది. అహ్మద్ ఖుదాదాద్ 74 పరుగులతో పోరాడగా.. నూరుల్లా అయూబీ 39 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో ఇషాన్ సూద్ 37 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో భారత్ 70 పరుగుల తేడాతో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు నవంబర్ 12న జరిగే సెమీఫైనల్‌లో అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. పాకిస్థాన్‌తో ఓటమి తర్వాత భారత యువ జట్టు ఈ విజయంతో తిరిగి పుంజుకుంది.

బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ అలర్ట్.. డిసెంబర్ 31 వరకు ఛాన్స్..



బ్యాంక్ ఖాతాదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిగ్ అలర్ట్ జారీ చేసింది. బ్యాంక్ ఖాతాదారులు తప్పనిసరిగా తమ బ్యాంక్ అకౌంట్‌కు కేవైసీ అప్డేట్ పూర్తి చేసుకోవాలని స్పష్టం చేసింది. ఇందుకోసం అక్టోబర్ 21 నుంచి మొదలైన ప్రత్యేక శిబిరాలు డిసెంబర్ 31 వరకు కొనసాగుతాయని తెలిపింది. మీ సమీపంలోని ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను సమర్పించి కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చని సూచించింది. కేవైసీ అప్డేట్ చేసుకోవడం వల్ల మీ అకౌంట్ యాక్టివ్‌గా ఉంటుందని, బ్యాంకు సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా పొందవచ్చని తెలిపింది. కేవైసీ అప్డేట్ చేసుకోకపోతే అకౌంట్ ఇనాక్టివ్‌గా మారడం వల్ల లావాదేవీలు నిర్వహించలేరని పేర్కొంది.
కేవైసీ అప్డేట్ కోసం అవసరమైన పత్రాలు
-కేవైసీ వివరాల్లో ఎలాంటి మార్పులు లేకపోతే(వ్యక్తిగత వివరాలు) స్వీయ ప్రకటన ద్వారా ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్, మొబైల్, వాట్సప్ బ్యాంకింగ్, ఏటీఎం, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోండి
-వ్యక్తిగత వివరాల్లో మార్పులు ఉంటే ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, చీ=జు-ూా జాబ్ కార్డ్, జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం సమర్పించి ఆన్‌లైన్‌లో కేవైసీ అప్డేట్ చేయవచ్చు. ఇందుకోససం ఆన్ లైన్ ద్వారా ఆధార్ ఓటీపీ, వీడియో కేవైసీ ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఆఫ్‌లైన్‌లో బ్యాంక్ కేవైసీ అప్డేట్ చేసుకోవడం ఎలా..?సమీపంలో మీ బ్యాంక్‌కు సంబంధించిన ఏదైనా బ్రాంచ్‌ను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పించ డం ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చు. ఇక బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్స్(డీజ) ద్వారా కూడా పూర్తి చేన్నెకోవచ్చు.నకిలీ మెస్సేజులు పట్ల జాగ్రత్తమీ బ్యాంక్ కేవైసీ అప్డేట్ చేసుకోండంటూ మీ మొబైల్‌కు వచ్చే నకిలీ మెస్సేజుల పట్ల జాగ్రత్తగా ఉండండి. స్పామ్ లింకులు క్లిక్ చేయడం వల్ల మీ అకౌంట్లోని డబ్బులు కోల్పోయే అవకాశముంది. దీంతో వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని బ్యాంక్ ఖాతాదారులకు ఆర్బీఐ హెచ్చరికలు జారీ చ్ఞసింది.కేవైసీ అప్డేట్ చేయకపోతే ఏమవుతు ంది..?ప్రతీ ఆర్థిక సంవత్సరంలో ఒక్కసారి అయినా కేవైసీ అప్డేట్ చేయాలి. ఒకవేళ పూర్తి చేయకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది. దీని వల్ల మీరు ఎలాంటి లావాదేవీలు నిర్వహించలేదు. డబ్బులు జమ చేయడం, విత్ డ్రా చేయడం లాంటివి చేయలేరు. దీని వల్ల మీరు అసౌకర్యానికి గురి కావాల్సి ఉంటుంది. దీంతో కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆర్బీఐ సూచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక శిబిరాలు కూడా నిర్వహిస్తోంది.

నాలుగో వన్డేకు టీమిండియాలో భారీ మార్పులు.. స్టార్ ప్లేయర్లు దూరం



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న టీమిండియా.. నాలుగో మ్యాచ్‌కు ముందు జట్టులో కీలక మార్పులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు పేసర్ అర్ష్‌దీప్ కాంబోజ్ కూడా ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. వారి స్థానాల్లో తిలక్ వర్మ, ఇషాన్ కిషన్, కుమార్ కుశాగ్రకు అవకాశం దక్కింది. నాలుగో వన్డేకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.నాలుగో వన్డేకు టీమిండియాలో భారీ మార్పులున్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో టీమిండియా కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. నాలుగో, ఐదో వన్డేల కోసం ప్రత్యేక జట్టును ప్రకటించింది. ఈ రెండు మ్యాచ్‌లకు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ కాంబోజ్ జట్టులో ఉండరు. వారి స్థానంలో తిలక్ వర్మ, కుమార్ కుశాగ్రకు అవకాశం దక్కింది. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్‌గా జట్టులో కొనసాగనున్నాడు. నాలుగో వన్డేలో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గిల్, రాహుల్‌కు విశ్రాంతిన్యూజిలాండ్‌తో చివరి రెండు వన్డేలకు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేయలేదు. రాబోయే టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టులో మార్పులు చేసినట్లు బీసీసీఐ ప్రకటించిన జట్ల వివరాలు చెబుతున్నాయి. తొలి మూడు వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరించిన గిల్ స్థానంలో చివరి రెండు మ్యాచ్‌లకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. ఇషాన్ కిషన్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్ప గించారు. అంటే కెప్టెన్సీ మార్పు ఒక్క మ్యాచ్‌కే పరిమితం కాదు.. నాలుగో, ఐదో వన్డేల్లోనూ అయ్యరే జట్టును నడిపించనున్నాడు. తిలక్ వర్మకు మరో అవకాశంతిలక్ వర్మకు చివరి రెండు వన్డేల జట్టులో చోటు దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్రకు తొలిసారి వన్డే జట్టులో అవకాశం లభించింది. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్‌గా ఉండటంతో జట్టుకు రెండు యశ్ ఠాకూర్ కూడా జట్టులోకి వచ్చాడు. అర్ష్‌దీప్ కాంబోజ్ తొలి మూడు మ్యాచ్‌ల జట్టులో ఉండగా.. చివరి రెండు వన్డేల కోసం అతడికి చోటు దక్కలేదు. రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), మహమ్మద్ సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్. ఈ జట్టులో రోహిత్, కోహ్లీ వంటి సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లకు కూడా చోటు దక్కింది.

విదేశాల్లో చౌక.. భారత్‌లో ఎక్కువ..



బంగారం ధరలు తగ్గినా మనకు లాభం లేదే..
బంగారం ధరల గురించి తెలుసుకునేందుకు ప్రతీఒక్కరూ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. గోల్డ్ కొనుగోలు చేయకపోయినా సరే రోజువారీ ధరలు ఎలా ఉన్నాయనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు. భారతీయులకు బంగారం అంటే ఎంత ప్రతీ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచంలోనే భారత్‌లో బంగారం వినియోగం ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇప్పటికీ భారత్‌లో బంగారం ఖరీదైనదిగా ఉంది.ఈ ఏడాది జనవరిలో బంగారం ధర ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత పడిపోతూ వస్తోంది. ఇప్పటివరకు గరిష్ట స్థాయి నుంచి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో 21.4 శాతం తగ్గాయి. అయితే దేశీయ మార్కెట్లో మాత్రం 14.9 శాతం మాత్రమే తగ్గాయి. అంతర్జాతీయ ధరలతో పోలిస్తే భారత్‌లో తక్కువ స్థాయిలో బంగారం ధరలు తగ్గాయి. దీని వెనుక ప్రధానంగా రెండు కారణాలు వినిపిస్తున్నాయని చెప్పవచ్చు.డాలర్‌తో పోలిస్తే భారత రూపీ విలువ బలహీనంగా ఉంది. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి బంగారం దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.96 వరకు ఉంది. దీంతో బంగారంను దిగుమతి చేసుకోవడం వల్ల రూపాయల్లో ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఈ కారణం వల్ల దేశంలో బంగారం ధరల్లో తగ్గుదల అంతర్జాతీయ ధరలతో పోలిస్తే తక్కువగా ఉంటుంది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.
ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.ఈ రెండు కారణాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారత్ మార్కెట్లో బంగారం ధరల్లో తేడాలు ఉన్నాయి. డాలర్ బలపడటం, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడంతో యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడులు పెరిగాయి. దీంతో పెట్టుబడిదారులు బాండ్లకు తమ పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు. పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటు న్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.
ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోం దని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుత మైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.
ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!
టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.
కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!
గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?
మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు
చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర



దీపావళి వేడుకల్లో దిల్ రాజు ఫ్యామిలీ.. భార్య, కొడుకును చూశారా?

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఇంట్లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు కుని సామాన్య జనాల వరకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ పండగను గ్రాంగ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో కూడా దీపావళి వేడుకలు అట్టహాసంగా జరిగాయి.దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు కుని సామాన్య జనాల వరకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ పండగను గ్రాంగ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో కూడా దీపావళి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తన భార్య, కుమారుడితో కలిసి దీపావళి పండగను గ్రాండ్ గా జరుపుకొన్నాడు దిల్ రాజు. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.తన భార్య, కుమారుడితో కలిసి దీపావళి పండగను గ్రాండ్ గా జరుపుకొన్నాడు దిల్ రాజు. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. ఈ ఫొటోల్లో దిల్ రాజు ఫ్యామిలీ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో క్యూట్ గా కనిపించింది. భార్య తేజస్విని, కుమారుడు అన్వి రెడ్డి కూడా ఎంతో అందంగా కనిపించారు. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఈ ఫొటోల్లో దిల్ రాజు ఫ్యామిలీ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో క్యూట్ గా కనిపించింది. భార్య తేజస్విని, కుమారుడు అన్వి రెడ్డి కూడా ఎంతో అందంగా కనిపించారు. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా దిల్ రాజు ప్రస్తుతం నిర్మాతగానే కాకుండా తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే ఈ మధ్యన ఇతర భాషా సినిమాలను కూడా తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. తాజాగా దిల్ రాజు డిస్ట్రిబ్యూషన్ చేసిన రామాయణ బ్లాక్ బస్టర్ దిశగా దూసుకెళ్లిపోతోంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది . త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎల్లమ్మతో పాటు రౌడీ హీరో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్దన అనే సినిమాను నిర్మిస్తున్నారు దిల్ రాజు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకుడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎల్లమ్మతో పాటు రౌడీ హీరో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్దన అనే సినిమాను నిర్మిస్తున్నారు దిల్ రాజు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకుడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



ఇండస్ట్రీలో తోపు హీరోయిన్.. 19 ఏళ్లకే స్టార్ హీరోతో ప్రేమ, పెళ్లి..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును, విపరీతమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న హీరోయిన్ నజ్రియా నజిమ్. తన సహజ నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అప్పట్లో కుర్రకారును ఎంతగానో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త దూరంగా ఉంటున్నారు. అయితే తాజాగా తమిళ చిత్రసీమలోకి ఆమె సుదీర్ఘ విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా కోలీవుడ్‌లో ఆమె దాదాపు 12 సంవత్సరాల పాటు ఎందుకు గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిందనే దానిపై నజ్రియా తాజాగా స్పందించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.కోలీవుడ్‌లో నజ్రియా చివరిసారిగా నటించిన డైరెక్ట్ తమిళ సినిమా విడుదలై సుమారు పన్నండేళ్లు కావస్తోంది. అయితే సినిమాల్లో విరామంపై ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని కావాలని సినిమాలకు దూరంగా ఉండలేదని, కేవలం వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని తెలిపారు. నటనపై తనకు ఇప్పటికీ అమితమైన ప్రేమ ఉందని, అయితే తన మనసుకు నచ్చిన కథలు, బలమైన పాత్రలు కుదరకపోవడం కూడా మరో కారణమని ఆమె వెల్లడించారు. కోలీవుడ్‌లో నజ్రియా చివరిసారిగా నటించిన డైరెక్ట్ తమిళ సినిమా విడుదలై సుమారు పన్నండేళ్లు కావస్తోంది. అయితే సినిమాల్లో విరామంపై ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని కావాలని సినిమాలకు దూరంగా ఉండలేదని, కేవలం వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని తెలిపారు. నటనపై తనకు ఇప్పటికీ అమితమైన ప్రేమ ఉందని, అయితే తన మనసుకు నచ్చిన కథలు, బలమైన పాత్రలు కుదరకపోవడం కూడా మరో కారణమని ఆమె వెల్లడించారు.పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పులు, కుటుంబంతో గడపాల్సిన సమయం కారణంగా సినిమాల ఎంపికలో కాస్త సెలెక్టివ్‌గా మారినట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత నేరుగా సూర్య లాంటి స్టార్ హీరో చిత్రంతో తమిళంలో రీఎంట్రీ ఇవ్వడంపై నజ్రియా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సూర్య కాంబినేషన్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గతంలో ఆమె నటించిన 'రాజా రాణి' వంటి చిత్రాలు తమిళ ప్రేక్షకులను ఎంతగా అలరించాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పెళ్లి సమయం కారణంగా సినిమాల ఎంపికలో కాస్త సెలెక్టివ్‌గా మారినట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత నేరుగా సూర్య లాంటి స్టార్ హీరో చిత్రంతో తమిళంలో రీఎంట్రీ ఇవ్వడంపై నజ్రియా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సూర్య కాంబినేషన్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గతంలో ఆమె నటించిన 'రాజా రాణి' వంటి చిత్రాలు తమిళ ప్రేక్షకులను ఎంతగా అలరించాయో ప్రత్యేకంగాం లేదు. ఇప్పుడు సుదీర్ఘ విరామం తర్వాత కోలీవుడ్ రీఎంట్రీ ఇచ్చిన నజ్రియా సూపర్ హిట్ అందుకుంది.



ఆ హీరో చూపించే ప్రేమ, ఆప్యాయత వేరు.

ప్రస్తుతం తెలుగులో ఫుల్ ఫామ్ లో ఉన్న సంగీత దర్శకుల్లో తమన్ అగ్రస్థానంలో ఉంటారు. సీనియర్ హీరోల సినిమాలు మొదలుకుని యంగ్ హీరోల సినిమాలకు కూడా తమనే ఇప్పుడు సంగీతం అందిస్తున్నారు. గతేడాది ఓవరాల్ గా 10 సినిమాలకు సంగీతం సమకూర్చారు తమన్. ఇక ఈ ఏడాది ఇప్పటికే తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరించిన ఎనిమిది సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ మ్యూజిక్ సెన్సేషన్ చేతిలో మరో అరడజను సినిమాలున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి కాకా, బాలకృష్ణ దాదా వంటి స్టార్ హీరోల సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే సినిమాలు, సంగీతం పక్కన పెడితే.. తమన్ చాలా చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయాడు. అయితే ఇప్పుడు ఆ ఆ లోటును బాలకృష్ణ గారు భర్తీ చేస్తున్నారని ఒక సందర్భంలో బాగా ఎమోషనల్ అయ్యాడు తమన్. 'బాలయ్య చూపించే ప్రేమ, ఆప్యాయత వేరు. ఆయన నాకు ఒక తండ్రిలాగా అండగా నిలుస్తారు. ఎప్పుడూ ధైర్యం చెబుతుంటారు. కలిసినప్పుడల్లా ఆశీర్వదిస్తుంటారు. బాలయ్యతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయన చూపించే ఆదరణ ఒక తండ్రి స్థానాన్ని గుర్తుచేస్తుంది. ఆయనను ఎదురుగా చూస్తేనే నాకు తెలియని ఎనర్జీ వస్తుంది. ఆ ఉత్సాహంతోనే ఆయన సినిమాలకు గొప్ప సంగీతం ఇవ్వాలనే కసితో పని చేస్తాను' అని బాలయ్య చెప్పుకొచ్చారు.కాగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సంబంధించి బాలయ్య-తమన్ లది సూపర్ హిట్ కాంబినేషన్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా మ్యూజిక్, బీజీఎమ్ ల పరంగా ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు వీరి కాంబినేషన్ లో మరో సినిమా రాబోతుంది అదే దాదా. గోపిచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ కు తమనే సంగీతం అందిస్తన్నాడు. ఇటీవలే ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ ను కూడా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ సినిమాలోని మొదటి పాటకు 'దాదా ధమాకా' అనే మాస్ ను నవంబర్ 13న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయ్యింది. డిసెంబర్ లోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



ఒక వ్యక్తి కష్టంలో ఉంటే.. రేణు దేశాయ్ పోస్ట్ వైరల్..

టాలీవుడ్ హీరోయిన్ రేణు దేశాయ్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పక్కర్లేదు. నిత్యం ఏదోక విషయంపై తన అభిప్రాయాలను పంచుకుంటారు. అలాగే అకీరా నందన్, ఆద్యకు సంబంధించిన ఫోటోస్ షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. సమాజంలో కష్టాలు ఎదుర్కొనే మనుషులు.. వారి పట్ల చూపాల్సిన మానవత్వం గురించి వెల్లడించింది.టాలీవుడ్ నటి రేణు దేశాయ్ గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు కథానాయికగా అలరించిన ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి కీలకపాత్రలు పోషిస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. తాజాగా ఆమె తన ఇన్ స్టా వేదికగా చేసిన తాజా పోస్ట్ నెట్టింట చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మనుషులు ఎదుర్కొనే కష్టాలు, తోటివారి పట్ల మానవత్వం చూపాల్సిన అవసరం గురించి ఆమె అనేక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా కష్టకాలంలో ఉన్న వ్యక్తులను టార్గెట్ చేసి విమర్శించడం, వారిని మరింత మానసిక క్షోభకు గురిచేయడం, కింద పడిపోయిన వాళ్లను తొక్కడఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ ం చాలా అమానుషమని అన్నారు. వాళ్లు ఏ స్థాయిలో ఉన్నా వాళ్లు కూడా ఒక మనిషే అని గుర్తించాలని.. మన ఇళ్లు బాగాలేనప్పుడు ఇతరుల ఇళ్లపై రాళ్లు వేయొద్దని రాసుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ సంస్కృతి, విమర్శలపై పరోక్షంగా స్పందిస్తూ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. "ఇప్పటికే కాస్త పడిపోయిన వాళ్లని తొక్కడం అమానుషం!. వాళ్ళు ఈ స్థాయి లో ఉన్నా, వాళ్ళు కూడా ఒక మనిషి. ఒకరి సంతానం, ఒక పేరెంట్ ఓ, లేదా ఎవరైనా తోబుట్టువు అని మార్చిపోకూడదు. మనమే అసంపూర్ణమైన అద్దాల ఇళ్లలో నివసిస్తున్నప్పుడు దయచేసి ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వకండి. మనమందరం మానవులం, తాదాత్మ్యం, దయ మానవులుగా పిలవబడే మొదటి ప్రాథమిక అవసరాలు! (నేను ఈ మాటలు రాశాను కాబట్టి మీ తెలివితక్కువ ఊహాగానాలు ప్రారంభించవద్దు ఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ పేటీయం నుంచి డబ్బులు అందుకోలేదు. ఇది కేవలం నా మనసులోని మాటలు మాత్రమే" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.ఇక సినిమాల విషయానికి వస్తే, వెండితెరకు కొంతకాలం దూరంగా ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో కీలకపాత్రలు ఎంచుకుంటున్నారు. రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్నారు.



పెళ్లిపీటలెక్కనున్న 'ఇరుముడి' హీరోయిన్..

ఈ ఏడాది తెలుగులో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాల్లో 'ఇరుముడి' ఒకటి. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించాడు. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమాలో రవితేజకు భార్యగా, ఓ పాపకు తల్లిగా అద్భుతంగా నటించింది కోలీవుడ్ బ్యూటీ ప్రియా భవానీ శంకర్. కాగా ఎన్నో ఏళ్లుగా సినిమాలు చేస్తోందీ అందాల తార. తమిళంతో పాటు తెలుగులోనూ హీరోయిన్ గా చేస్తోంది. అయితే ఇరుముడి హిట్ తో ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం ప్రొఫెషనల్ లైఫ్ పరంగా ఫుల్ హ్యాపీ మూడ్ లో ఉన్న ప్రియా భవానీ శంకర్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక శుభవార్త చెప్పింది. త్వరలోనే ఈ ముద్దుగుమ్మ పెళ్లిపీటలెక్కనుంది. తన ప్రియుడు రాజ్ వెల్ రాజ్ తో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనుందని కోలీవుడ్ లో టాక్. ఇప్పటికే వీరి పెళ్లి పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా ప్రియా తన ఇన్ స్టా స్టోరీలో ప్రీ వెడ్డింగ్ ఫొటోస్ షేర్ చేయడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ ఫొటోల్లో సంప్రదాయ దుస్తులతో పాటు మెడలో మల్లెపూల దండలతో కనిపించారు ప్రియా భవానీ శంకర్- రాజ్. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. పెద్దల ఆశీర్వాదంతో పెళ్లిపీటలెక్కనున్నట్లు సమాచారం.

అప్పాజిపల్లి గ్రామంలో115 మందికి ఉచిత వైద్య పరీక్షలు





● గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఆధ్వర్యంలో పాలకవర్గం సహకారంతో...

కొల్చారం, నవంబర్ 11 (ప్రజాబలం): ప్రతినిధి:కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం సహకారంతో సింధు హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. మా గ్రామస్తులకు ఉచితంగా ఈసీజీ, శాంతి స్కానింగ్, గుండె సంబంధిత పరీక్షలు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని సర్పంచ్ అన్నారు.ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 115 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సింధు హాస్పిటల్ మార్కెటింగ్ హెచ్ ఓ డి చాగంటి శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్, ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డు సభ్యులు సదాల నర్సింలు, కదూరి సుశీల, రామాంజం, సావిత్రి, కన్నిబోయిన శేఖులు, గ్రామ కార్యదర్శి చింతల సురేందర్, సంతోషిని, ఫీల్డ్ అసిస్టెంట్ సాధల సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం జె.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక మాక్ టెస్ట్-2



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11: రాబోయే కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం స్థానిక జె.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఈ నెల 13వ తేదీ శుక్రవారం ప్రత్యేకంగా మాక్ టెస్ట్-2 నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.కె. పీర్ సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఈ మాక్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పరీక్షా విధానంపై అవగాహన పెంపొందించు కోవడ ంతో పాటు, తమ ప్రతిభను అంచనా వేసుకునేందుకు ఈ పరీక్ష మంచి అవకాశమని తెలిపారు.

కావున సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న ఆసక్తిగల యువతీ యువకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మాక్ టెస్ట్ జె.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని వెల్లడించారు.

విద్యాభివృద్ధికి ఆజాద్ సేవలు చిరస్మరణీయం



● ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబర్ 11: భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడీఓసీ భవనంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. కాంతమ్మ మాట్లాడుతూ దేశ విద్యారంగ అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి ఆదర్శనీయమన్నారు. విద్యతోనే సమాజంలో సమానత్వం, అభివృద్ధి, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యావకాశాలు కల్పించడంతో పాటు మైనారిటీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యాభివృద్ధి ద్వారానే దేశ పురోగతి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, వక్ఫ్, హజ్ కమిటీ సభ్యులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి డిగ్రీ కాలేజీలో 100% అడ్మిషన్లు..ప్రిన్సిపాల్ చందన



కూకట్‌పల్లి (ప్రజాబలం) నవంబర్ 11 : 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో అడ్మిషన్లు 780 కి 780, అనగా 100% పూర్తయ్యాయని ప్రిన్సిపాల్ డా చందన తెలిపారు. బి.ఏ., బి.కాం.బి.ఎస్సీ. అన్ని కోర్సుల్లోనూ సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయని ప్రిన్సిపాల్ చెప్పారు. 100% అడ్మిషన్లు సాధించినందుకు ఈ రోజు ప్రిన్సిపాల్ డా. చందన ఎన్. సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ ఘనత సాధించడంలో సిబ్బంది చూపిన కృషి, నిబద్ధతను ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2008లో కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ఇదే మొదటిసారిగా 100% అడ్మిషన్లు సాధించడం జరిగింది. ఇది మనందరి సమిష్టి కృషి ఫలితమే.ప్రస్తుతం మన కళాశాలకు సొంత నూతన భవనం ఉంది. విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక ప్రయోగశాలలు, అత్యంత అర్హత కలిగిన అధ్యాపక బృందం ఉన్నారు. మంచి గ్రంథాలయంలో ఎన్నో రిఫరెన్స్ పుస్తకాలు, మ్యాగజైన్లు, జర్నల్స్, దినపత్రికలు అందుబాటులో ఉన్నాయి. ఇవి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచి, నూతన విజ్ఞానంతో వారిని ముందుకు నడిపిస్తాయి అన్నారు.విద్యార్థులకు మంచి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, మంచి అభ్యసన వరుసలతో వారిని ప్రోత్సహిస్తు న్నాము. అంతేకాకుండా మంచి సామర్థ్యంతో కూడిన త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించడం జరిగింది. అని ప్రిన్సిపాల్ తెలిపారు.

కేపీహెచ్‌బీలో ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణకు ముందడుగు.. శేరి సతీష్ రెడ్డి



కూకట్‌పల్లి(ప్రజాబలం) నవంబర్ 11 : ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్‌లో హౌసింగ్ బోర్డు లేఔట్‌లో పాఠశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ప్రభుత్వ పాఠశాల స్థలంగా గుర్తించేలా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల అవసరాలకు వినియోగించేలా అధికారిక చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి స్పందించి ముఖ్యమంత్రితో చర్చించి, సంబంధిత అధికారులను ఆదేశించడం ద్వారా ప్రభుత్వ పాఠశాల స్థలంగా గుర్తించే ప్రక్రియకు ముందడుగు పడిందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ఎన్టీఆర్ పేరుతో పాఠశాల నిర్మిస్తామని డబ్బులు వసూలు చేసి, పిల్లర్లు వేసి పనులను అసంపూర్తిగా వదిలేశారని సతీష్ రెడ్డి ఆరోపించారు. పదేళ్ల కాలంలో పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అప్పటి కార్పొరేటర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణానికి ఏయే అనుమతులు తీసుకున్నారో, ఎంత మొత్తం వసూలు చేశారో, ఎంత ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో అధికారిక అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలం ప్రజల ఆస్తి. దానిని ఎవరూ తమ సొంత జాగీరుగా భావించకూడదు. పాఠశాల నిర్మాణానికి విరాళాలు ఇవ్వాలనుకునేవారు సంబంధిత ప్రభుత్వ శాఖను సంప్రదించి, అధికారికంగా సహకరించాలి. నిర్మాణ పనులు ప్రభుత్వ పర్యవేక్షణలో, పారదర్శక విధానంలో జరగాలి" అని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలకు పేరు పెట్టడం కంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య, పూర్తిస్థాయి భవనం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ప్రజల ఆస్తుల పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతానికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. తెలిపిన వారిలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఉమ్మడి కెపిహెచ్బి డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కన్వీనర్ మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు సాధనే లక్ష్యంగా ఐక్య పోరాటం

● సర్పంచ్ కాకులమర్రి శ్రీలతలక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11ఏటూరు నాగారం :ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల అభివృద్ధి నాయకులు నూతన జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఏటూరునాగారంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిందిప్రజాభిప్రాయం – ఐక్యత – ఉద్యమమే మన బలం..." అనే ప్రధాన నినాదంతో జరిగిన ఈ సమావేశానికి స్థానిక ప్రజలు, వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు

ఈ సమావేశంలో ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఏటూరునాగారంలో కోర్టు ఏర్పాటు ప్రజల చిరకాల కోరిక అని, దీని సాధన కోసం పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందాలంటే ఇక్కడ కోర్టు ఏర్పాటు ఎంతో అనివార్యమని, దీనికై ప్రజాప్రతినిధులుగా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తాము పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు వివిధ మరియు కోర్టు సాధన ద సమితి సభ్యులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ స్థావరాలపై వెంకటాపురం పోలీసుల ఉక్కుపాదం

● గుడుంబా తయారీ దారులకు భయం పుట్టిస్తున్న పోలీసులు

● బుధవారం 21,800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, 102 లీటర్ల గుడుంబా స్వాధీనం

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 వెంకటాపురం :ములుగు జిల్లా గౌరవ ఎస్పీ గారి ఆదేశాల మేరకు, ఏటూరునాగారం ఏ ఎస్ పి పర్యవేక్షణలో వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ అటవీ ప్రాంతాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై వెంకటాపురం పోలీసులు ఈరోజు ప్రత్యేక దాడులు నిర్వహించారు.

■ బుధవారం నిర్వహించిన దాడుల వివరాలు:

1. ముత్తారం గ్రామ శివారు:
ఆలుబాక గ్రామపంచాయతీ పరిధిలోని ముత్తారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచిన 25 డ్రమ్ములోల్లో సుమారు 5,000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.
2. సీతారాంపురం గ్రామ శివారు:
బోదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామ శివారులో 52 డ్రమ్ములోల్లో నిల్వ ఉంచిన సుమారు 10,800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.



3. బోదాపురం గ్రామ శివారు:
బోదాపురం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచిన 28 డ్రమ్ములోల్లో సుమారు 6,000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 32 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.
ఈరోజు నిర్వహించిన దాడుల్లో మొత్తం 105 డ్రమ్ములోల్లో నిల్వ ఉంచిన 21,800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 102 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీలో పాల్గొన్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు.

■ గత వారం రోజులుగా నిర్వహించిన వరుస దాడుల వివరాలు:

వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ అటవీ ప్రాంతాల్లో గత వారం రోజులుగా అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు విస్తృతంగా వరుస దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు నిర్వహించిన దాడులతో కలిపి ఇప్పటివరకు మొత్తం 35,900 లీటర్ల బెల్లం పానకాన్ని (జాగరీ వాష్) ధ్వంసం చేసి, 182 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన మొత్తం 22 మందిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

ఈ దాడుల్లో వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ముత్యం రమేష్ , వెంకటాపురం ఎస్ఐలు కె. తిరుపతిరావు, తిరుపతి రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఆలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.అక్రమ మద్యం తయారీ, నిల్వ, విక్రయాలు మరియు రవాణాకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం పోలీసులు హెచ్చరించారు.

సోనియా గాంధీ 'ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే ఆత్మకథ 'అబద్ధాల మూట'

- బాబ్రీ మసీదు కూల్చివేతకు ఏ టెలివిజన్ ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసిందో తెలుసుకోవాలి
- బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ పై భావోద్వేగానికి గురయ్యారన్న వార్తలపై స్పష్టత ఇవ్వాలి
- తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ డిమాండ్






తిరుపనంతపురం: నవంబర్ 11:నెహ్రూ-గాంధీ కుటుంబం మరియు కాంగ్రెస్ పార్టీ యొక్క చారిత్రక తప్పిదాలను, రాజకీయ దుష్కార్యాలను కడిగిపారేయడానికి ఆమె ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ, మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాసిన 'ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే ఆత్మకథను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ విభాగం "అబద్ధాల మూట"గా కొట్టిపారేసింది.బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి. సుభాష్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.బ్రీ మసీదు కూల్చివేతను టెలివిజన్‌లో ప్రత్యక్షంగా చూస్తూ తాను కుప్పకూలిపోయానన్న సోనియా గాంధీ వాదనను ఎగతాళి చేశారు. "భారతదేశంలో శాటిలైట్ టెలివిజన్ ప్రసారాలు ఇంకా విస్తృతంగా అందుబాటులోకి రాని రోజుల్లో, ఆ కూల్చివేతను ఏ టెలివిజన్ ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసిందో తెలుసుకోవాలని ఉంది," అని ఆయన ప్రశ్నించారు. ఆమె భావోద్వేగపూరిత జ్ఞాపకాలను "మొసలి కన్నీళ్లు"గా, చరిత్రను మధురంగా ??చెప్పే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు.

జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ తన ప్రాసంగికతను వేగంగా కోల్పోతున్న తరుణంలో, సోనియా గాంధీ ఇప్పుడు చరిత్రను తిరగరాయడానికి, తన పార్టీ మరియు కుటుంబం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలు, వైఫల్యాల నుండి తనను తాను దూరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని సుభాష్ ఆరోపించారు.

షా బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలన్న తన భర్త రాజీవ్ గాంధీ నిర్ణయాన్ని తాను హెచ్చరించానని లేదా వ్యతిరేకించానని ఆమె చేసిన వాదన, ఆమె జ్ఞాపకాల విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోందని ఆయన అన్నారు. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, ఎన్నికైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఒకప్పుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీలపై పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలతో సహా కాంగ్రెస్‌కు సంబంధించిన అనేక వివాదాస్పద సంఘటనలపై ఆమె మౌనాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ సమయంలో ఆమె భావోద్వేగానికి గురయ్యారన్న వార్తలపై స్పష్టత ఇవ్వాలని, అలాగే ఆమె తన జ్ఞాపకాలను ఎంపిక చేసుకుని చెప్పడాన్ని సుభాష్ ప్రశ్నించారు. ఆత్మకథలో స్పష్టంగా కనిపిస్తున్న కాలక్రమ దోషాలను ఎత్తి చూపుతూ, అన్నా హజారే నేతృత్వంలోని 'ఇండియా ఎగైనెస్ట్ కరప్షన్' ఉద్యమం 2012లో ప్రారంభమైనట్లుగా అందులో పేర్కొన్నారని, కానీ వాస్తవానికి దేశవ్యాప్త ఆందోళన 2011లోనే భారీ ఊపందుకుని శిఖరాగ్రానికి చేరుకుందని సుభాష్ అన్నారు. సోనియా గాంధీ దశాబ్దాల ప్రజా జీవితంలోని ముఖ్యమైన రాజకీయ ప్రముఖులు, సంఘటనలకు సంబంధించి ఉన్న అనేక ఇతర చారిత్రక, కాలక్రమ వైరుధ్యాలలో ఈ వ్యత్యాసం కూడా ఒకటని ఆయన అన్నారు.

"ఆత్మకథలు చరిత్రను నిజాయితీగా వివరించాలి కానీ, రాజకీయ వారసత్వాలను కాపాడటానికి ఎంపిక చేసుకున్న జ్ఞాపకాలను కాదు. సోనియా గాంధీ చెప్పిన విషయాలను దేశం ఎలాంటి పరిశీలన లేకుండా అంగీకరిస్తుందని ఆమె ఆశించలేరు," అని సుభాష్ నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నాయకత్వం యొక్క రాజకీయ సౌలభ్యం కోసం చారిత్రక వాస్తవాలను వక్రీకరించవద్దని ఆయన డిమాండ్ చేశారు.

22 న బాసర సరస్వతి సన్నిధి లో ప్రత్యేక పూజలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు



బాసర నవంబర్ 11 :శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా 22 న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మరియు ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించున్నారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్ర హోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానము నిర్వహించ నున్నారు .సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హైదరాబాద్ నాచారం వాస్తవ్యులు లహరి శ్రీ నృత్య నికేతన్ డాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యగురువులు డా. పి ఝాన్సీ రామ్ (30 మంది నాట్య కళాకారుల చే)వారి శిష్య బృందం చే నృత్య నీరాజనం నిర్వహించ నున్నట్లు మరియు నాట్యగురువులు డాక్టర్ పి .ఝాన్సీరామ్ కు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారం ఇవ్వనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమ ద్వాదశ జ్యోతిర్లింగ లింగస్థాపకులు, భూదాతలు , ధూప దీప నైవేద్య కమిటీ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా నిర్వాహకులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సంధ్య దంపతులు కోరారు

భూ రీసర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లాప్రజాబలం ప్రతినిధి : భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రోజు, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో సర్వే నిర్వహించనున్నారనే వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, నోటీసులు అందించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేకు హాజరైన రైతులతో పాటు, నోటీసులు అందించినప్పటికీ హాజరుకాని పట్టాదారుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు.

సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి హద్దులు నిర్ధారించాలని తెలిపారు. ప్రతి రైతుకు చెందిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట ఫ్లాగ్‌లు ఏర్పాటు చేసి, రైతులకు భూమి సరిహద్దులను ప్రత్యక్షంగా చూపిస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం భూమి విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను కచ్చితంగా నమోదు చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు.భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ సర్వేలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించడం ద్వారా సర్వే ప్రక్రియపై వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. సర్వే బృందాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు చేరుకుని, సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం, తొందరపాటు నిర్ణయాలు, తప్పిదాలకు ఏమాత్రం తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భూ రీసర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో జాతీయ అవార్డు



- రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

న్యూఢిల్లీ, నవంబర్ 11:స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ అవార్డును అందుకుంది.

న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , +ఎవీజ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఎవీణూ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అవార్డును స్వీకరించారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు ఈ జాతీయ గుర్తింపు లభించింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం వంటి పది ప్రధాన అంశాల ఆధారంగా నిర్వహించిన మూల్యాంకనంలో +ఎవీజ తన పనితీరును ప్రదర్శించింది.

■ స్వచ్ఛతలో హైదరాబాద్ ప్రస్థానం..

- 2017లో హైదరాబాద్‌కు ఓడీఎఫ్ హోదా లభించింది.
- 2019లో ఓడీఎఫ్ హోదా సాధించింది.
- 2021లో తెలంగాణలోనే తొలిసారిగా వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ పొందిన స్థానిక సంస్థగా గుర్తింపు పొందింది.
- 2023, 2024 సంవత్సరాల్లోనూ వాటర్ ప్లస్ హోదాను కొనసాగించింది.
- 2024 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 10 లక్షలకు పైగా జనాభా కలిగిన నగరాల విభాగంలో హైదరాబాద్ 6వ ర్యాంకు సాధించింది.
- 2023లో 5 స్టార్, 2024లో 7 స్టార్ గార్బేజ్ ఫ్రీ సిటీ గుర్తింపు పొందింది.

■ 10,500 మార్కులతో మూల్యాంకనం..

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో భాగంగా మొత్తం 10,500 మార్కులతో పది ప్రధాన విభాగాల్లో నగరాలను అంచనా వేశారు. కనిపించే పారిశుద్ధ్యం, చెత్త వేరు చేయడం, సేకరణ, రవాణా, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య సదుపాయాలు, వినియోగించిన నీటి నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, పౌరుల అభిప్రాయాలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

■ మంధని, చేర్యాల మున్సిపాలిటీలకు మెంటార్‌గా

స్వచ్ఛ షెహర్ జోడీ కార్యక్రమంలో భాగంగా మెంటార్ సిటీగా మంధని, చేర్యాల మున్సిపాలిటీలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంది. ఆయా మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య ప్రమాణాలు మెరుగు పరిచేందుకు శిక్షణ కార్యక్రమాలు, సామర్థ్య పెంపు వర్క్‌షాప్‌లు నిర్వహించింది.2026 ఏప్రిల్, మే నెలల్లో హైదరాబాద్ జంట నగరాల్లో మూడో పక్షం ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలు, చెత్త నిర్వహణ, మురుగునీటి శుద్ధి, ఇంటింటి చెత్త సేకరణతో పాటు ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ అవార్డు లభించడం హైదరాబాద్ నగర ప్రజలకు, అధికారులకు, పారిశుద్ధ్య కార్మికులకు గర్వకారణమని పేర్కొంటూ, నగరాన్ని మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.

డివిజన్ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ పరీక్షలు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 ఏటూరు నాగారం :బుధవారం మీటింగ్ హాల్లో విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రత్యేక క్లబ్ లు ఏర్పాటు చేయాలని గౌరవ ప్రాజెక్టు ఆఫీసర్ లెనిన్ వస్తాల్. టోప్పో ఐఏఎస్ ఆదేశానుసారం విద్యార్థుల కోసం ఐదు క్లబ్ లను ఏర్పాటు చేశారు

1 సాహిత్య క్లబ్ విద్యార్థులతో అక్షరాస్యత మరియు నాయకత్వ లక్షణాలు ప్రాధాన్యత

2 కళలు మరియు సంస్కృతి క్లబ్ మ్యూజియం పునరుద్ధరణ మరియు సంస్కృతి యొక్క పునరుద్ధరణ

3 క్రీడలు మరియు ఫిట్నెస్ క్లబ్ ఆధునిక క్రీడలు మరియు ఫిట్నెస్ సాంకేతిక పాత్ర మరియు కొత్త పోకడలు దానిపై విశ్లేషణ

4 పర్యావరణ క్లబ్ ఎల్ నినో ప్రభావం పర్యావరణం వ్యవసాయం మరియు వాతావరణ సవాళ్లు వాటిని వాటిని ఇలా ఎదుర్కోవాలో పరిష్కారం

5 సైన్స్ అండ్ టెక్నాలజీ క్లబ్

దీనివలన మానవాళికి లాభమా నష్టమా దానిపై ఎదుర్కొని సవాల్

పైన తెలిపిన విధంగా విద్యార్థులకు ఐదు అంశాలపై వ్యాసరచన పరీక్షలు నిర్వహించి వారు రాసిన అంశాలపై స్టేజ్ పై ప్రసంగించే అవకాశాన్ని కల్పించారు

విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించిన తర్వాత విజేతలను ప్రకటించడం జరిగింది

ఆయా క్లబ్ విజేతలను ఈ నెల 13వ తారీకున నిర్వహించబోయే ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపిక అయిన వారికిగౌరవ ఐటీడీఏ పీవో గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో డిడి దుబ్బకట్ల జనార్దన్ ఏటీడీవో అజయ్ కుమార్ ఏ సి ఎం ఓ కోడి రవీందర్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఐటీడీఏ శ్యామలత ఆదినారాయణ చెంచయ్య బుచ్చిబాబు ఉషారాణి వినోదా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

పుట్టినరోజు శుభాకాంక్షలు బానోత్ నితీష్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాబలం) మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా: పట్లూర్ అనుబంధ గ్రామం కట్టే పాడుతాండ లో మమతా గోవర్ధన్ ముద్దుల కుమారుడు నితీష్ బర్త్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు నితీష్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో విద్యయందును జ్ఞానమందును తల్లిదండ్రులకు నానమ్మ తాతయ్యకు పెద్ద దాడీ బాబాయికి అందరికీ చాలా ప్రేమ గల నితీష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సిరి సంపదలతో నితీష్ అనేక పుట్టినరోజులు జరుపుకోవాలని పెద్ద తాత చిన్న తాతఅమ్మానాన్న ఆశీర్వదించినట్టు తెలిపారు


పట్లూర్ సిరిపురం శ్రీశైలం మనుమని పుట్టు పంచల ఆహ్వానం



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 11(ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా:పట్లూరు గ్రామ పెద్దలు సిరిపురం శ్రీశైలం గారి చిన్న కుమారుడు జ్ఞానేశ్వర్ గారి కుమారుల పుట్టు పంచల కార్యక్రమం రామచంద్రపురం శుభం హోటల్ ప్రెస్టేజ్ నందు ఈ నెల 22 నాడు ఆదివారం నిర్వయించడం జరుగుతుంది. ఈ చిన్నారుల శుభ కార్యక్రమం నకు పూజ్యులు శ్రీ శ్రీ తంగడపల్లి అప్పగారిని, మళఖేడ్ అప్పగారు, బిచ్చుకుందా అప్పగారు, బర్దిపూర్ అప్పగారు, ధనసిరి అప్పగారు, న్యామతాబాద్ గురువు రంజోల్ రాచయ్య స్వామి , రుస్తుమ్ పేట్ గురువుగారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీదర్ దత్తగిరి మహారాజ్ గారిచే సంగీత్ కచేరి కార్యక్రమం కలదు. బందు మిత్రులు శ్రయోభిలాషులు అందరు హాజరై మా చిన్న అతిత్యాన్ని స్వీకరించి చిన్నారులను ఆశీర్వదించి మమ్ములను ఆనందింపచేయగలరని ప్రార్థన.ఆహ్వాబించు వారు శ్రీ సిరిపురం సత్యమ్మ శ్రీశైలం పట్లూరు. వారు ప్రేమతో ఆహ్వానించినట్టు తెలిపారు

భూముల లీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

నవంబర్ 30లోగా తొలి విడతలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాలి
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11 కలెక్టరేట్: బుధవారం హైదరాబాద్ నుంచి సీసీఎల్ఏ లోకేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఎండీ వి.పి. గౌతమ్ లతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, రెవెన్యూ శాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వే ప్రక్రియ, భూ సమస్యల పరిష్కారం, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, పెండింగ్ దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టుగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూముల రీ సర్వే ప్రక్రియను నవంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే పనులను అధికారులు అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.రీ సర్వేలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తొందరపాటుతో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ సర్వే నిర్వహించే గ్రామాల్లో సంబంధిత రైతులకు ఒకరోజు ముందుగానే జెండాలు అందజేయాలని సూచించారు. రైతులు తమ భూముల సరిహద్దులను జెండాలతో గుర్తించిన అనంతరం సర్వేయర్లు వాటి ఆధారంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. రైతుల సమక్షంలోనే భూముల సరిహద్దులను గుర్తించి, సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో భూ వివాదాలు, భూముల విస్తీర్ణాని కి సంబంధించిన సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా అటవీ శాఖతో ముడిపడి ఉన్న సమస్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహశీల్దార్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.రీ సర్వే ప్రక్రియను ప్రాధాన్య కార్యక్ర మంగా పరిగణించి, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లాలో భూముల రీ సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవ రావు మంత్రికి వివరించారు.

జిల్లాలో మొత్తం 73 గ్రామాల్లో భూముల రీసర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 26 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందని, మరో 10 గ్రామాల్లో పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాల్లో త్వరితగతిన సర్వే పనులు ప్రారంభించి, ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీవో కె. కృష్ణవేణి, ఏవో అల్లం రాజ్ కుమార్, తహశీల్దార్ విజయభాస్కర్, డిప్యూటీ తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరడిగుంట ఎక్స్ రోడ్‌లో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం



●ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ వార్డ్ సభ్యులు

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా నేరడిగుంట: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలనే సంకల్పంతో నేరడిగుంట గ్రామపంచాయతీ అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేసింది.ఎన్నికల సమయంలో నేరడిగుంటఎక్స్ రోడ్‌లోఉన్నవిద్యుత్ సమస్యను,పరిష్కరించి, మార్కెట్ అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తానని గ్రామ ప్రజలకు మాటఇవ్వడంజరిగింది,ఆమాటను నిలబెట్టుకునేక్రమంలో, నేరడిగుంట, ఎక్స్ రోడ్ మార్కెట్ అభివృద్ధి కోసం నేడు సొంత నిధులతో 25, కె.వి. ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిం దిఎక్స్ రోడ్ పరిసర ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడం వల్ల దుకాణదారులు, వ్యాపారులు, మరియు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను గుర్తించి, మార్కెట్ అభివ ద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది,ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట కేవలం గెలుపు కో సం కాదు,ప్రజల నమ్మకాన్ని లబెట్టుకోవడం కోసం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా నెరవేర్చడమే నా బాధ్యత" అని ఈ సందర్భంగా సర్పంచ్ వొగ్గు సాయికిరణ్, పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండం ఈశ్వర్ , నేరడిగుంట గ్రామపం చా యతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.....

జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

● విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం ఎమ్మెల్యే








సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 11: పెనుబల్లి మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామంలోని పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడలు, ఆటల పోటీలుబుధవారం ఘనంగా ప్రారం భమయ్యాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించి, వివిధ క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులను అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెంపొందుతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.క్రీడా పోటీల నిర్వహణకు ఆహ్వానించి, చక్కటి ఏర్పాట్లు చేసిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కుప్పెనకుంట్ల గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

రుతువిరతి అంటే ఏమిటి.. మహిళల్లో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. ఏం చేయాలి..?

రుతువిరతి అనేది మహిళల్లో సహజంగా జరిగే మార్పు. ఈ దశలో వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు పట్టడం, నెలసరి క్రమం తప్పడం వంటి శారీరక సమస్యల గురించి ఎక్కువగా చర్చిస్తుంటారు. అయితే ఉద్యోగాలు చేస్తున్న మహిళలపై రుతువిరతి ప్రభావం ఆరోగ్యానికే పరిమితం కావడం లేదు. ఏకాగ్రత తగ్గడం, మాట్లాడేటప్పుడు సరైన పదాలు గుర్తుకు రాకపోవడం, జ్ఞాపకశక్తి సమస్యలు, ఆందోళన, అలసట వంటి లక్షణాలు వారి ఉద్యోగ సామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రభావితం చేస్తున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఉమెన్స్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన కోసం పరిశోధకులు రెడిట్‌లోని వివిధ చర్చా వేదికల్లో మహిళలు పంచుకున్న 130 అనామక పోస్టులను విశ్లేషించారు. 2022 ఏప్రిల్ నుంచి 2024 జూలై మధ్య నమోదైన ఈ అనుభవాల ఆధారంగా రుతు విరతి, రుతువిరతికి ముందు దశ మహిళల వృత్తి జీవితం, ఉద్యోగ సంబంధాలు, పనితీ రుపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో పరిశీలించారు.లక్షణాలు ఎలా ఉంటాయి..అధ్యయనంలో ప్రధానంగా గుర్తించిన సమస్యల్లో మెదడులో మబ్బులు కమ్ముకున్నట్లుగా అనిపించే పరిస్థితి ఒకటి. దీన్నే బ్రెయిన్ ఫాగ్ అంటారు. కొందరు మహిళలు మాట్లాడేటప్పుడు పదాలు గుర్తుకు రాకపోవడం, సమావేశాల్లో చెప్పాలనుకున్న విషయాన్ని మర్చిపోవడం, ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గినట్లు అనిపించడం వంటి సమస్యలను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించే మహిళలకు ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. పనులను గతంలోలాగా వేగంగా పూర్తి చేయలేకపోవడం వల్ల తమ సామర్థ్యంపై తమకే సందేహాలు కలుగుతున్నాయి. పనితీరు సమీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయేమోనని, సహోద్యోగులు లేదా ఉన్నతాధికారులు తమను



అసమర్థులుగా భావిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. కొందరు ఉద్యోగ భద్రత గురించి కూడా భయపడినట్లు అధ్యయనం గుర్తించింది. అయితే సమస్యలను అర్థం చేసుకుని సహకరించే అధికారులు ఉన్నప్పుడు మహిళలు ఈ పరిస్థితిని మెరుగ్గా ఎదుర్కోగలి గారు.ఉద్యోగ జీవితంపైనా ప్రభావం..వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు పట్టడం వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. దీనికి తోడు అలసట, తలనొప్పి, మానసిక స్థితిలో మార్పులు, ఆందోళన వంటి సమస్యలు కూడా ఎదురవుతాయి. నిద్ర సరిగా లేకపోవడం వల్ల మరుసటి రోజు ఏకాగ్రత తగ్గుతుంది. పనితీరుపై ఆందోళన పెరిగితే మానసిక ఒత్తిడి మరింత ఎక్కువవుతుంది. ఇలా ఒక సమస్య మరొక సమస్యకు కారణమవుతూ మహిళల రోజువారీ ఉద్యోగ జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. అయితే ఈ మార్పులన్నీ ప్రతికూలంగానే ఉండవని అధ్యయనం తెలిపింది. కొందరు మహిళలు రుతువిరతి దశను తమ వృత్తి జీవితాన్ని తిరిగి సమీక్షించుకునే అవకాశంగా భావించారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి పని వేళలను మార్చుకోవడం, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయడం, ఇతర వృత్తులను ఎంచుకోవడం, సొంత వ్యాపారాలు ప్రారంభించడం వంటి ఆలోచనలు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యానికి, వ్యక్తిగత సంతృప్తికి ప్రాధాన్యం ఇస్తూ తమ కెరీర్‌లో కొత్త నిర్ణయాలు తీసుకున్నవారూ ఉన్నారు.తగ్గుతున్న సామర్థ్యం..భారత్‌లోనూ ఉద్యోగాలు చేస్తున్న పరిమితంగానే ఉన్నాయి.

భర్త నోటి నుంచి ఆ మాట వింటే ఏ భార్యకూ నచ్చదు, దంపతుల మధ్య 'లక్ష్మణ రేఖ' ఎంత ముఖ్యమో తెలుసా?

భార్యభర్తలిద్దరూ ఒకరిని మరొకరు గౌరవించుకోవాలి. ఒకరి మాటకు ఇంకొకరు విలువ ఇవ్వాలి. ఒకవేళ భాగస్వామి నిర్ణయం నచ్చకపోతే.. ఓపెన్‌గా చర్చించుకోవాలి. అంతేకానీ.. మూడో వ్యక్తి ప్రయేమం ఉండకూడదు. ఎప్పుడైతే మూడో వ్యక్తి జోక్యం భార్యభర్తల బంధంలో ఉంటుందో.. అప్పుడు పరిస్థితులు చేయి దాటిపోతాయి.

భార్యభర్తల బంధం ఎంతో ప్రత్యేకమైంది. ఈ పెళ్లయ్యాక తన భర్తతో కలిసి భవిష్యత్తు గురించి.. జీవితం గురించి స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటోంది. అయితే, భర్త నోటి నుంచి వచ్చే ఒక్క మాట మాత్రం దాంపత్య జీవితంలో కలకలం రేపుతుంది. అది ఏంటంటే భార్య ఏదైనా అడిగినప్పుడు.. ఉదాహరణకు తినడానికి బయటికి వెళదాం లేదా సినిమాకు వెళదాం అన్నప్పుడు భర్త.. మా అమ్మని అడిగి చెబుతాను అనడం. కానీ ఆలోచించండి మీ సరికొత్త కాపురానికి సంబంధించిన 'రిమోట్ కంట్రోల్' పూర్తిగా అత్తగారి చేతుల్లోనే ఉంటే ఆ పరిస్థితి ఎలా ఉంటుంది?ఇంటి కర్టెన్ల రంగు నుంచి వీకెండ్‌లో ఎక్కడికి వెళ్లాలనే చిన్న పర్యటన వరకూ.. ప్రతీ విషయంలోనూ 'అమ్మ మాటే ఫైనల్' అయి, భార్య ఇచ్చే సలహాకు కానీ, ఆమె అభిప్రాయానికి కానీ ఎలాంటి విలువ లేకపోతే దాంపత్య బంధం పునాదులు కదలడం ఖాయం. ఈ పరిస్థితి ఎందుకు వస్తుంది, దీని వల్ల జరిగే పరిణామాలేంటి, దీనిని ఎలా పరిష్కరించాలో ఇప్పుడు తెలుసుకుందాం.మన సమాజంలో తల్లి--కొడుకుల బంధం చాలా బలమైంది, పవిత్రమైంది. కానీ అసలు సమస్య ఎక్కడ మొదలవుతుందంటే.. పెళ్లైన తర్వాత కూడా కొడుకు జీవితానికి సంబంధించిన రిమోట్ కంట్రోల్ పూర్తిగా తల్లి చేతుల్లోనే ఉండిపోయినప్పుడు. వంటింట్లో రోజూ ఏం వండాలి, ఖాళీ సమయంలో ఎక్కడికి వెళ్లాలి, సంపాదించిన డబ్బు ఎక్కడ, ఎలా ఖర్చు పెట్టాలి.. ఇలాంటి ప్రతి చిన్న, పెద్ద విషయంలోనూ అత్తగారి పెత్తనమే సాగితే, కొత్తగా ఆ ఇంట్లోకి వచ్చిన కోడలు (భార్య) నిరాశకు, తీవ్ర మానసిక ఆందోళనకు గురికావడం సహజం.

ఇద్దరు వ్యక్తుల వ్యక్తిగత లేదా కాపురపు విషయాల్లోకి మూడో వ్యక్తి పదేపదే వచ్చి తమ అభిప్రాయాల్ని రుద్దడానికి ప్రయత్నించినప్పుడు, బంధంలోని మాధుర్యం కాస్తా చేదుగా మారుతుంది. ఈ ఇంట్లో తనకు ఎలాంటి విలువా లేదని, తన మాటను ఎవరూ గౌరవించడం లేదని భార్య క్రమంగా భావించడం మొదలుపెడుతుంది. ఈ ఉక్కిరిబిక్కిరి చేసే భావన వల్లే భార్యాభర్తల మధ్య చిన్న చిన్న విషయాలకే గొడవలు మొదలై, పరస్పర నమ్మకం సడలిపోతుంది.ఇలాంటి సంక్షోభంలో అందరికంటే ఎక్కువగా నలిగిపోయేది భర్తే. ఒకవైపు తల్లి ప్రేమ, మరోవైపు భార్య అంచనాలు, ఆశల మధ్య అతడు రెండు రాళ్ల నడుమ పడిన గింజలా నలిగిపోతుంటాడు. కానీ వివాహం తర్వాత ఒక పురుషుడు తప్పనిసరిగా గుర్తించాల్సింది ఏంటంటే తన జీవితంలోకి మరొక వ్యక్తి వచ్చి భాగస్వామిగా చేరింది. తల్లిని గౌరవించడం, పూజించడం ఎంత ముఖ్యమో.. తన జీవిత భాగస్వామితో కూర్చొని ఇంటికి సంబంధించిన నిర్ణయాల్ని ఉమ్మడిగా తీసుకోవడం కూడా అంతే పెద్ద బాధ్యత.ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి అత్యంత సరైన మార్గం ప్రేమ, గౌరవాలతో కూడిన ఒక సున్నితమైన సరిహద్దును (లక్ష్మణ రేఖ) గీసుకోవడమే. కొడుకుగా భర్త తన తల్లికి గౌరవపూర్వకంగానే ఒక విషయాన్ని స్పష్టం చేయాలి. తాను ఇప్పుడు బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోగల పెద్దవాడయ్యానని, తన కాపురాన్ని తాను చక్కదిద్దుకోగలనని నమ్మకం కలిగించాలి. అదే సమయంలో భార్య కూడా ఇంట్లో రోజువారీ వాగ్వాదాలకు దిగకుండా, భర్తతో ప్రశాంతంగా, సున్నితంగా తన ఆలోచనల్ని పంచుకోవాలి.



వివాహం అనేది ఇద్దరు వ్యక్తులు కలిసి జీవితాంతం సాగించే అందమైన ప్రయాణం. ఇంట్లోని పెద్దల ఆశీస్సులు, వారి అనుభవంతో కూడిన సలహాలు ఖచ్చితంగా తీసుకోవాలి. కానీ మీ జీవిత రథం స్టీరింగ్‌ను మాత్రం ఎవరి చేతికీ అప్పగించకూడదు. భార్యాభర్తలు ఇద్దరూ ఒక టీమ్‌లా మారి, ప్రతి చిన్న, పెద్ద నిర్ణయాన్ని ఇద్దరి పరస్పర అంగీకారంతో తీసుకున్నప్పుడే ఆ కుటుంబానికి బలమైన, కలకాలం నిలిచే పునాది పడుతుంది.కొడుకు పాత్ర వేరు, భర్త పాత్ర వేరు: పురుషులు తమను తాము కొడుకుగా మాత్రమే చూసుకోకుండా, భర్తగా తన ప్రాధాన్యతల్ని గుర్తించాలి. తల్లి ముందు భార్యను తక్కువ చేసి మాట్లాడటం గానీ, భార్య ముందు తల్లిని చులకన చేయడం గానీ చేయకూడదు.

'మనం' అనే భావన పెరగాలి: ఏదైనా కుటుంబ నిర్ణయం తీసుకునేటప్పుడు 'నేను, మా అమ్మ నిర్ణయించాం' అని కాకుండా.. 'మేమిద్దరం (భార్యాభర్తలం) ఆలోచించి నిర్ణయం తీసుకున్నాం' అనే సంభాషణను కుటుంబంలో అలవాటు చేయాలి. ఇది భార్యకు భద్రతా భావాన్ని, గుర్తింపును ఇస్తుంది.ఆర్థిక స్వేచ్ఛ , బడ్జెట్ ప్రణాళిక: ఇంటి ఖర్చులు, పొదుపు విషయంలో భార్యాభర్తలిద్దరికీ పూర్తి అవగాహన ఉండాలి. అవసరమైతే తల్లిదండ్రుల పోషణకు లేదా వారి అవసరాలకు ప్రత్యేకంగా కొంత మొత్తం కేటాయించి, మిగిలిన నిధుల్ని తమ భవిష్యత్తు కోసం దంపతులిద్దరూ కలిసి ప్లాన్ చేసుకోవాలి.

కోడలిగా సహనం, తెలివైన వ్యవహారశైలి: అత్తగారి జోక్యం ఎక్కువైనప్పుడు ఆమెపై తిరుగుబాటు ధోరణి చూపితే అది భర్తను మరింత డిఫెన్సివ్ మోడ్‌లోకి నెట్టేస్తుంది. దానికి బదులు, "మీ అమ్మగారి ఆలోచన మంచిదే, కానీ ఈ విషయంలో నా ఆలోచన ఇది.. మనం ఇద్దరం కలిసి ఆలోచిద్దాం" అంటూ సున్నితంగా భర్తను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేయాలి.

వీకెండ్ క్వాలిటీ టైమ్: వారంలో కనీసం కొన్ని గంటల పాటైనా ఇతరుల ప్రమేయం లేకుండా భార్యాభర్తలిద్దరూ ఏకాంతంగా గడపడం అలవాటు చేసుకోవాలి. ఇది మనసు విప్పి మాట్లాడుకోవడానికి, అపార్థాలను దూరం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్ ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి.వలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూమరేషన్ పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ



సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు దు ద్రువీకరణ ఎందుకివ్వాలి ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్ఓల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ద్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

తెలంగాణ కాంగ్రెస్‌లో మీడియా నియామకాలపై చామల క్లారిటీ.. త్వరలోనే కొత్త జాబితా



హైదరాబాద్, నవంబర్ 11: టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ వింగ్ చైర్మన్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విడుదల చేసిన 20 మంది మీడియా ప్యానలిస్టులు, కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల నియామకాలను తెలంగాణ కాంగ్రెస్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ అంశం టీ.కాంగ్రెస్‌లో తీవ్ర గందరగోళానికి దారి తీసింది. దీనిపై తాజాగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. వివరణ ఇచ్చారు.(బుధవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో తనకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టం చేశారు. ఇద్దరం కలిసే జాబితాను తయారు చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే చిన్న టెక్నికల్ ప్రాబ్లం వల్ల లిస్ట్ ఆగిపోయిందని వివరించారు. లిస్ట్ ఏమీ ఆగిపోదని.. ఇంకొన్ని పేర్లు కలిపి కొత్త జాబితాను విడుదల చేస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో కొత్త లిస్ట్‌ను ప్రకటించనున్నట్లు ఎంపీ తెలిపారు.మంచి చేసే ఓర్చుకోలేని వాళ్లు ఉంటారని ఎంపీ వ్యాఖ్యానించారు. కొంత మంది ఎమ్మెల్యేలు కాల్ చేసింది నిజమే అని.. పని చేసే వాళ్లకు పదవులు ఇస్తున్నప్పుడు ఎమ్మెల్యేలు అడ్డుకోవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు అభద్రతతో టెన్షన్ పడినట్లు తెలిపారు. వాళ్లకు తెలియకుండా లిస్ట్ ఇచ్చామని కొందరు ఎమ్మెల్యేలు ఫోన్ చేశారన్నారు. ఎమ్మెల్యేలు లీడర్లను తయారు చేయాలన్నారు. సామ రామ్మోహన్ పెట్టిన టాలెంట్ టెస్ట్ గురించి తనకు చెప్పలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్ :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హనుమకొండ పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత దాస్యం వినయ్ భాస్కర్‌ను ఈ ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసు లు, ఆయన బయటకు రాకుండా నిర్బంధించారు.కాజీపేట పరిధిలోని వైఎస్సార్ నగర్ నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఈ క్రమంలో వినయ్ భాస్కర్ స్పందిస్తూ... "వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు న్యాయం చేయకపోతే భట్టి పర్యటన అడ్డుకుంటాం. పట్టాలపై స్పష్టమైన ప్రకటన చేయాలి.. లేదంటే నిరసన తప్పదు" అని స్పష్టం చేశారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. వినయ్ భాస్కర్ ఇంటి వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, స్థానికంగా ఉన్న పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలను కూడా ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు.



22ఏ చిక్కులు - యజమానుల తిప్పలు (యూఎల్‌సీ) రిజిస్ట్రేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు

హైదరాబాద్ :నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చేరిన స్థిరాస్తులకు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా విముక్తి లభించడం లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్, అసైన్డ్, వక్ఫ్, భూదాన్, దేవాదాయ తదితర భూములుగా నమోదైన ప్రైవేట్ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేకంగా మెమో నంబర్ 47934ను జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ఈ మెమో జారీ చేశారు.కానీ కొత్తగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్?సీ) కింద ఉన్నాయని వెలుగు చూస్తున్న స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద వివిధ పద్ధతుల్లో కొనుగోలు చేసినవి, వేలం పాట తర్వాత లే అవుట్లుగా మారినవి, హెచ్ఎండీఏ లే అవుట్లు చేసి విక్రయించినవి, వివిధ జీవోలతో క్రమబద్ధీకరణ అయిన స్థలాలు, ఒకే సర్వే నంబరులో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు ఉన్నవి, కోర్టు ఉత్తర్వులతో రిజిస్ట్రేషన్లు జరిగిన స్థలాలు ఇలాంటి స్థిరాస్తుల సర్వే నంబర్లు 22ఏ నుంచి తీసేయకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రిజిస్ట్రేషన్ తిరస్కరిస్తున్న అధికారులువిక్రయానికో, కుదువ పెట్టడానికో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లేదాకా వారి ఆస్తి నిషేధిత జాబితాలో ఉందన్న విషయం చాలా మందికి తెలియడం లేదు. ప్రభుత్వం మెమో జారీ చేసినా, అది పాత



దరఖాస్తులకేనంటూ సబ్ రిజిస్ట్రార్లు సున్నితంగా తిరస్కరిస్తున్నారు. మీ ఆస్తిని రీ సర్వే చేయించుకుని రావాలని సూచిస్తున్నారు.సర్వేకు దరఖాస్తు చేస్తే చాలా రోజులు పడుతోందని యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూఎల్‌సీ జాబితా నుంచి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 2600 ఎకరాల వరకు విస్తీర్ణాన్ని తీసివేయాల్సి ఉంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ యూఎల్‌సీ సమస్యలు భారీగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని వల్లభ్‌నగర్, అల్వాల్, శేరిలింగంపల్లి, రామంతాపూర్, మణికొండ, మాదాపూర్, కాప్రా తదితర ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు ఉన్నాయి.నిబంధనలు లేవంటూహైదరాబాద్ మణికొండలో సర్వే నంబర్ 70లో ఉన్న తమ ఫ్లాట్ విక్రయ రిజిస్ట్రేషన్ కోసం ఆ యజమాని ప్రయత్నిస్తే అది అర్బన్ ల్యాండ్? సీలింగ్ జాబితాలో ఉందని సబ్ రిజిస్ట్రార్ తిరస్కరించారు. ఎక్కడో ఒక మూల చిన్న విస్తీర్ణం యూఎల్‌సీకి సంబంధించినది ఉండడమే దీనికి కారణంగా చూడొచ్చు. స్థానిక సంస్థల అనుమతి పత్రాలుంటే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం సెప్టెంబర్ 24న జారీ చేసిన ఉత్తర్వులున్నా కూడా అవి పాత దరఖాస్తులకే వర్తిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఆర్డీవోను, కలెక్టర్‌ను సంప్రదించినా ఈ అంశంలో స్పష్టత లేదన్నారని కక్షిదారు ఆవేదన వ్యక్తం చేశారు.' 8 వేలు, ఇంకొన్ని కలిపి దాదాపు 13 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. కోర్టుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. ఇవి పూర్తికాగానే కొత్త దరఖాస్తులు తీసుకుంటాం. లాంటి పరిస్థితే ఎదురైంది. రిజిస్ట్రేషన్?కు వెళితే స్థలం ఉన్న సర్వే నంబరు 22ఏ జాబితాలో ఉందని అధికారులు తిరస్కరించారు. హెచ్ఎండీఏ నుంచి స్పష్టతనిస్తూ సర్టిఫికెట్ సమర్పించినా, రీ సర్వే చేయించి సర్టిఫైడ్ కాపీ తీసుకుని రావాలని అధికారులు సూచించారని బాధితుడు వాపోయారు.


మత్తు మాఠాల వెన్నులో వణుకు పుట్టిస్తోన్న 'ఈగల్' - 'ఫాలో ద మనీ'తో రూ.100 కోట్ల ఆస్తుల జప్తు

హైదరాబాద్ :తెలంగాణ ఈగల్ ఫోర్స్ వరుస దాడులతో మత్తు మాఠాలను హడలెత్తిస్తోంది. గ్రాము మత్తు పదార్థం దొరికినా సరే అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు సప్లై చేశారు? అమ్మేదెవరు? కొనేదెవరు? అని ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ నిందితులకు ఊపిరి ఆడకుండా చేస్తోంది.దిల్లీ, ముంబయి, ఒడిశా, గోవా, బెంగళూరు తదితర రాష్ట్రాలు, నగరాల్లో వరుసగా ఆపరేషన్లు నిర్వహిస్తూ నిందితుల్ని వేగంగా అరెస్టు చేస్తోంది. తాజాగా ఫతేనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఓ వృద్ధురాలిని అరెస్టు చేసింది. ఆమె దగ్గర గంజాయి కొనుగోలు చేస్తున్న 70 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది దాదాపు 800 మంది మత్తు పదార్థాలు వినియోగించినట్లు గుర్తించారు.బాలానగర్‌లో 10 గ్రాముల గంజాయితో ఒకరు పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి దగ్గర



కొంటున్న 230 మంది పైన పలు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. గంజాయి ఒడిశా నుంచి వస్తున్నట్లు విషయం బయటపడింది. ఈగల్ స్పెషల్ టీం అక్కడికి వెళ్లి ఐదుగురిని అరెస్టు చేసి హైదరాబాద్?కు తీసుకువచ్చారు. చిన్న మొత్తంలో స్వాధీనం చేసుకున్న గంజాయి ఆధారంగా 240 మందిపై ఈగల్ అధికారులు కేసు నమోదు చేయడం గమనార్హం.రాజధాని హైదరాబాద్?పై ప్రధాన దృష్టిహైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ తయారీ, రవాణా జరుగుతున్నట్లు ఈగల్ దర్యాప్తులో బయటపడింది. నిందితులు హైదరాబాద్? నగరంలోని ఖాయిలాపడ్డ ఫ్యాక్టరీల్లో గుట్టుగా డ్రగ్స్ తయారు చేస్తున్నారు. ఇటీవల బీబీనగర్ కేసు దీనికి ఉదాహరణగా చూడొచ్చు. బీబీనగర్‌లో 27.2 కిలోల మెఫిడ్రిన్, 56.98 కిలోల అసిటిన్ లభించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై దర్యాప్తు ప్రారంభించగా కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్, మౌలాలిలోని ఎస్ఎం ల్యాబ్స్‌లలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి వాటిని మూసేశారు.ఆస్తుల్ని జప్తు చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు. 171 మంది నిందితుల ఆస్తుల వివరాలు సేకరించాలని ఈగల్ అధికారులు పోలీస్ శాఖలోని పలు యూనిట్లకు లేఖలు పంపారు.

భారీ డిస్కౌంట్లు ఇస్తామంటే నమ్మొద్దు: టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో



హైదరాబాద్, నవంబర్ 11: రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా నకిలీ ఆన్‌లైన్ ప్రకటనలు, క్రెడిట్, డెబిట్ కార్డుల పేరుతో ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని.. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ప్రజలకు పబ్లిక్ అడ్వైజరీ జారీ చేసింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల పేరుతో.. వల పన్ని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఇందుకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ముందుగా.. బ్రాండెడ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులపై భారీ డిస్కౌంట్లంటూ ప్రకటనలు ఇచ్చి.. అనంతరం డిజిటల్ వాలెట్లు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తారని.. ఆ తర్వాత నకిలీ ఆర్డర్ కన్ఫర్మేషన్ పంపి డెలివరీ ఆలస్యమంటూ..డబ్బులు తీసుకున్న తర్వాత బాధితుల ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడంతో పాటు.. నకిలీ వెబ్‌సైట్లను కూడా మాయం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు వస్తువులు అందకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

15 ఏళ్ల తర్వాత లంచం కేసులో తీర్పు.. మాజీ సీఐకి ఏడాది జైలు

నిజామాబాద్, నవంబర్11:



జిల్లాలో పోలీస్ శాఖలో సీఐగా విధులు నిర్వహించిన ధారావత్ బాలాజీ.. లంచం కేసులో దోషిగా ట్రయిల్ కోర్టు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో అతడికి కోర్టు జైలు శిక్ష విధించింది. 2011లో లంచం డిమాండ్ చేశారనే ఆభియోగంతో అతడిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.15 ఏళ్ల తర్వాత ఈ కేసులో కోర్టు తీర్పు వెలువరించింది. ఒక్కో అభియోగంపై ఏడాది కఠిన కారాగార శిక్ష విధించాలని కోర్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏకకాలంలో రెండు శిక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది.అలాగే ధారావత్ బాలాజీకి రూ.10 వేల జరిమానా కూడా కోర్టు విధించింది. గతంలో దచ్‌పల్లిలో ధారావత్ బాలాజీ సీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కేసులో బాధితుల నుంచి లంచం డిమాండ్ చేశారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అతడిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాంతో ఈ కేసులో సుదీర్ఘ విచారణ తర్వాత మాజీ సీఐకు కోర్టు కఠిన కారాగార శిక్ష విధించింది.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు - ఈ నెల 20 వరకు రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్:పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న సమ్మిట్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాలకు చెందిన సమావేశాలు, ప్రదర్శనలు జరిగేలా ప్రణాళిక చేశారు. సమ్మిట్‌లో తొమ్మిది ప్రధాన ఎక్స్‌పోలు, కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, వ్యాపార ప్రతినిధులు, స్టార్టప్ సంస్థలు, పారిశ్రామిక రంగ నిపుణులు ప్రత్యేక సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం వెల్లడించింది. గతేడాది గ్లోబల్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి ప్రదర్శన ప్రాంగణాన్ని భారీగా విస్తరిస్తున్నారు.



ఫ్రమ్ ప్లెడ్జ్ టు ప్రొడక్ట్ నినాదంతో సదస్సు కార్యక్రమాలను రూపొందించారు. పెట్టుబడి హామీ, భూమి కేటాయింపు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన, ఉత్పత్తి ఇలా 5 దశల్లో పెట్టుబడి ప్రయాణాన్ని వివరించనున్నారు. ప్రారంభ ప్లీనరీతో పాటు 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాల వారీగా సమావేశాలు జరగనున్నాయి. ఇంజిన్స్ ఆఫ్ తెలంగాణ, ది వైడర్ ఎకానమీ, ది తెలంగాణ స్టాక్, ది సోషల్ సెక్టార్ ఫోరం పేర్లతో ఈ హాళ్లను ఏర్పాటు చేస్తారు. పారిశ్రామికవేత్తలు, మం త్రుల మధ్య ప్రత్యక్ష చర్చలకు సీఈ వో-మంత్రి డీల్ ఫ్లోర్, ప్రభుత్వ-వ్యాపార సంస్థల సమన్వయానికి ప్రత్యేక డెస్క్ అందుబాటులో ఉంటుంది.విడుదల చేయ నున్నారు. ఆసక్తి ఉన్న స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. రక్షణ రంగానికి పెద్దపీట వేయనున్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు వ్యాపార ప్రదర్శనలు నిర్వహించి, 10 నుంచి 13 వరకు ప్రజల సందర్శనకు అవకాశం కల్పిస్తారు. సదస్సు ప్రారంభం రోజు ప్రత్యేక ఏరోబాటిక్ ఎయిర్ షో నిర్వహించనున్నారు. రక్షణ, అంతరిక్షం, ఏరోస్పేస్ రంగాల నుంచి 35, ఆరోగ్య, బయో టెక్నాలజీ, ఔషధ రంగాల నుంచి 30 స్టార్టప్‌లు పాల్గొంటాయి. వ్యవసాయం, ఇంధనం, వైద్యం, విద్య, ప్రజా మౌలిక సదుపాయాల రంగాల్లో వినూత్న ఆలోచనలను ఆహ్వానిస్తున్నారు. యా నిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాలకు చెందిన ఇండియాజాయ్-2026 కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుంచి 13 వరకు నిర్వహిస్తారు. 300 మంది కూర్చునేలా ఈ-స్పోర్ట్స్ అరేనా ఏర్పాటు చేస్తారు. క్రియేటర్స్ కార్నర్‌ను కామిక్ కాన్‌తో కలిసి నిర్వహించనున్నారు. 60 కంపెనీలు తమ ఉత్పత్తులు, సాంకేతికతను ప్రదర్శించనున్నాయి. తెలంగాణ పెవిలియన్‌లో ఇఖత్, బతుకమ్మ థీమ్‌తో అలంకరణ, ప్రత్యక్ష చేనేత ప్రదర్శన, 360 డిగ్రీల ప్రొజెక్షన్ హాలు, కాకతీయ శిల్పకళ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

నెల్లూరులో భూముల స్కాం.. మేకపాటి రాజగోపాల్‌పై కేసు నమోదు



నెల్లూరు, నవంబర్ 11: జిల్లాలో దాదాపు రూ.147.79 కోట్లు విలువ చేసే భారీ భూముల స్కాం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలు, సంతకాలతో తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ వైసీపీ నేత మేకపాటి రాజగోపాల్ రెడ్డిపై.. ఆయన సొంత మేనల్లుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.దాదాపు రూ. రూ.147.79కోట్లు విలువైన భూములను నకిలీ పత్రాలు, నకిలీ వ్యక్తుల ఫొటోలు, సంతకాలు, వేలిముద్రలతో మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ చేశారంటూ రాజగోపాల్ రెడ్డి సొంత మేనల్లుడు బిజివేముల సురేంద్రనాథ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై గత నెల 30న పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సురేంద్రనాథ రెడ్డి ఫిర్యాదు మేరకు × 419, 420, 467, 468, 471, 120(డీ) తీ/ఽ 34 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.వైసీపీ నేత మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు శ్రీదేవి, అభిషేక్ రెడ్డి, అభినవ్ రెడ్డి, ఆయన బావ పాపకన్ను ప్రభాకర్ రెడ్డి, మరికొందరిపై కేసు నమోదు అయ్యింది. అంతేకాకుండా.. నెల్లూరులోని ఇండియన్ బ్యాంక్ అధికారుల పాత్రపైనా విచారణ జరపాలని సురేంద్రనాథ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

రాప్తాడు నిందితుడి కాలును భద్రపరచండి – అధికారులకు హైకోర్టు ఆదేశం

అనంతపురం జిల్లా :రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్ కాళ్లపై పోలీసులు కాల్పులు జరిపిన నేపథ్యంలో. తొలగించిన కాలును భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పోలీసలను హైకోర్టు ఆదేశించింది.రాప్తాడు ఘటన నిందితుడు హేమంత్ మోకాళ్ల కింది భాగంలో కాల్పులు జరిపిన పోలీసులపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని కోరుతూ మంగళగిరికి చెందిన న్యాయవాది గుండా గోపికృష్ణ హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గోపికృష్ణ తాజాగా వైద్యులు తొలగించిన హేమంత్ కాలును భద్రపరిచేలా ఆదేశించాలని, విద్యాశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చాలని రెండు అనుబంధ పిటిషన్లు వేశారు.ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది బాలయ్య వాదనలు వినిపించారు. పోలీసుల కాల్పుల విషయంలో వాస్తవాలను తేల్చేందుకు తొలగించిన కాలును భద్రపరచాల్సిన అవసరం ఉందని ధర్మాసనానికి తెలిపారు. ఈ వ్యాజ్యంలో విద్యాశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ప్రణతి వాదనలు వినిపించారు. నిందితుడు హేమంత్? శరీరం నుంచి తొలగించిన కాలుకు నిబంధనల ప్రకారం ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహిస్తారని న్యాయస్థానానికి వివరించారు. పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచేందుకు సమయం కావాలన్నారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం నిందితుడు హేమంత్ కాళ్లపై పోలీసులు కాల్పులు జరిపిన నేపథ్యంలో తొలగించిన కాలును భద్ర పరిచేందుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పోలీసులను ఆదేశించింది. తొలగించిన కాలును భద్ర పరచాలంటూ పిటిషనర్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు స్పష్టంచేసింది.మరోవైపు విద్యాశాఖ అధికారులను పిల్‌లో ప్రతివాదులుగా చేర్చాలంటూ పిటిషనర్ వేసిన ఇంప్లీడ్ పిటిషన్?ను కొట్టివేసింది. పిల్‌లో చేసిన అభ్యర్థనకు విద్యాశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చాలని కోరడానికి ఏవిధమైన



సంబంధం కనిపించడం లేదని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను డిసెంబర్ 30కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.అసలేం జరిగిదంటే : అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిపై హేమంత్ అనే ఉన్మాది అక్టోబర్? 31న (శనివారం) ఎలక్ట్రిక్ రంపంతో విచక్షణారహితంగా దాడి చేశాడు. దీంతో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో లోతైన గాయాలయ్యాయి. తరగతిలో జరుగుతున్న ఈ దారుణాన్ని చూసి అంతా భయాందోళనకు గురయ్యారు. ఓ విద్యార్థిని మాత్రం ధైర్యంగా ఉన్మాదిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఆమె రెండు కాళ్లకూ తీవ్ర గాయాలయ్యాయి అంతా కేకలు వేయడంతో నిందితుడు రంపాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు. రక్తపుమడుగులో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలికతో పాటు, గాయపడిన విద్యార్థినిని స్థానికులు అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత బాధితురాలిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

పులివెందుల కేసులో జగన్‌కు ఊరట ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

అమరావతి: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండగా అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, పలువురితో పులివెందుల మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన కేసులో వైఎస్సార్సీపీ అధినేత జగన్‌కు హైకోర్టులో ఊరట లభించింది. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల అర్బన్ పోలీసులు నమోదు చేసిన కేసులో జగన్‌పై తదుపరి చర్యలన్నింటిని నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఫిర్యాదిదారుడు, మండల విద్యాధికారి రఫీక్‌కు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు ఈమేరకు ఉత్తర్వులిచ్చారు.ఎన్నికల వేళ జగన్ ఆయన అనుచర బృందం సుమారు 70 మందికి పైగా పులివెందుల పురపాలక కార్యాలయం వద్ద ధర్నాకు దిగడం, అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, అధికారులను పక్కకు తోసివేయడం తదితర ఘటనలపై మండల విద్యా అధికారి రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈనెల 1న పులివెందుల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టేయాలని జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు ఆధారంగా తనపై పోలీసుల తదుపరి చర్యలను నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు.ఉత్తర్వులిస్తే దర్యాప్తుపై ప్రభావం: పోలీసుల తరఫున పీపీ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ "దర్యాప్తు ప్రాథమిక దశలో ఉంది. అనుమతి లేకుండా పిటిషనర్ ధర్నాకు దిగారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారు. ఇప్పటికే 13 మంది సాక్షులను విచారించాం.



వారందరూ జగన్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలాలు ఇచ్చారు. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులిస్తే దర్యాప్తుపై ప్రభావం చూపుతుంది" అని అన్నారు.అసలేం జరిగిదంటే : ఈ నెల 1న, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసేందుకని బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్?లో జగన్ పులివెందులకు వచ్చారు. పులివెందులలో తాను నివసించే ప్రాంతం సమీపంలోని పోలింగ్ బూతుల్లో తప్ప ఎక్కడా వైఎస్సార్సీపీ ఏజెంట్లు లేకుండా అన్ని కేంద్రాలను టీడీపీ నేతలు ఆక్రమించారని ఆరోపించారు. తమ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేద న్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగకుండా యథేచ్ఛగా దొంగ ఓట్లు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు చేశారు.ఈ క్రమంలోనే వైఎస్సార్సీపీ శ్రేణులు, ఏజెంట్లతో కలిసి వైఎన్? జగన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. అయితే అంతమందిని పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో ఆగ్రహించిన ఆయన, ఎంపీ అవినాశ్? రెడ్డితో కలిసి ఆర్వో కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించారు. ఏజెంట్లతో కలిసి నేలపై కూర్చొని నిరసన తెలిపారు. జగన్ వద్దకే వచ్చిన ఆర్వోకు వినతిపత్రం అందించారు. 'మీకు పైనుంచి ఆదేశాలు ఏమైనా రావచ్చు. ఒత్తిళ్లు వచ్చినాగానీ మీ అధికారం వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న వారిని అడ్డుకోవాలి. రీపోలింగ్ నిర్వహించేలా అధికారులు నిర్ణయం తీసుకోవాలని' వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితులు ఉంటే భవిష్యత్?లో ఇక ఎన్నికలు జరగవని వ్యాఖ్యానించారు. తాను పిలుపు ఇచ్చి ఉంటే ఈ ఎన్నికలే ఆగిపోయేవని కానీ ప్రజాస్వామ్యంపై గౌరవంతోనే అలా చేయలేదన్నారు.


శ్రీకాళహస్తిలో గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్ట్



తిరుపతి, నవంబర్ 11: జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాంతంలో గంజాయి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కుర్తి రైల్వే గేటు సమీపంలో తనిఖీలు నిర్వహించి.. అనుమానాస్పదంగా ఉన్న బర్రి మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి అక్రమంగా విక్రయించేందుకు తీసుకొచ్చిన 1,100 గ్రాముల గంజాయితో పాటు ఒక బైక్, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని విచారించగా, ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు సమాచారం. గంజాయి అక్రమ రవాణా, విక్రయాల వెనుక మరెవరైనా ఉన్నారా? ఈ వ్యవహారంలో ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి నిల్వలు.. అక్రమ విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే ప్రజలు నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని కోరారు.


విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం.. ఏజెంట్‌పై పీడీ యాక్ట్ నమోదు

విశాఖపట్నం, కంబోడియా, మయన్మార్ దేశాలకు నిరుద్యోగ యువతను తరలించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన ఏజెంట్ చుక్క రాజేశ్ వినయ్ కుమార్‌పై విశాఖపట్నం పోలీసులు పీడీ గ్రాణ) యాక్ట్ నమోదు చేశారు. తక్కువ చదువుకున్నా పర్లేదంటూ, ఏసీ రూముల్లో లక్షల్లో జీతమంటూ ఆశచూపించి అమాయకులను ఏజెంట్ మోసం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. గాజువాక కేంద్రంగా ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్న రాజేశ్ పలువురు నిరుద్యోగులను విదేశాలకు పంపి మోసం చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు.కంబోడియా, బ్యాంకాక్ వెళ్లిన యువకులతో ఇండియాకు వ్యతిరేకంగా సైబర్ స్కామ్స్ చేయిస్తూ అక్కడ తీవ్ర వేధింపులకు గురిచేశారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. నిరుద్యోగుల నుంచి నగదు, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసి ఫ్లైట్ టికెట్లు, ఈ-వీసాలను ఏజెంట్ రాజేశ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఉండే విదేశీ ఏజెంట్లకు ఇక్కడి నిరుద్యోగులను అమ్ముకుంటున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తమకు ఫిర్యాదు చేయాలని విశాఖపట్నం పోలీసులు పేర్కొన్నారు.



పీఆర్పీ.. విజయసాయి రెడ్డి కొత్త పార్టీ ప్రకటన

విజయవాడ, నవంబరు 11 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. పరివర్తన రాజనీతి పార్టీ పేరుతో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీ జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తు, తెలుపు, కాషాయ రంగులో ఉండేలా పార్టీ జెండాను ఆయన రూపొందించారు.దేవతల సాక్షిగా రాజకీయ పార్టీని ప్రారంభించా..పార్టీ లాంఛింగ్ అనంతరం పరివర్తన రాజనీతి పార్టీ అధినేత విజయసాయి రెడ్డి ప్రసంగించారు. దేవతల సాక్షిగా రాజకీయ పార్టీని ప్రారంభించానని స్పష్టం చేశారు. మార్పు అన్నది ప్రజలే తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏపీ భవిష్యత్తు ఏ నాయకుడు చేతుల్లో లేదని.. ప్రజల చేతుల్లో ఉందని వ్యాఖ్యానించారు. అధికార, ప్రతిపక్షాలు రెండు తప్పు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. నిజం, లెక్క ప్రజల అవసరాలు అధికార, ప్రతిపక్షాలకి కనబడటం లేదని తెలిపారు. తప్పు



ఎవరు చేసిన ప్రశ్నించాల్సిందేనని అన్నారు. ప్రశ్నించడం ప్రజల హక్కు అని చెప్పారు. పీఆర్పీ అంటే మీలోని నాయకత్వ లక్షణాలను పైకి తీసుకురావడమే తమ పార్టీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలను రెండు కుటుంబాలే శాసిస్తున్నాయని తెలిపారు. ఆ రెండు కుటుంబాలే శాసించాలా..ఆ రెండు కుటుంబాలే శాసించాలా.. ఆ కుటుంబాల ఆధిపత్యం వద్దని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఆ రెండు కుటుంబాల నుంచే సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు కావాలా అని ప్రశ్నించారు. తండ్రి సీఎం అయితే కుమారుడు సీఎం కావాలా అని అడిగారు. ప్రతి కులంలో నాయకులు ఉంటారు.. పుడతారని చెప్పుకొచ్చారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పి యువతనే సీఎంగా చేయాలనేది తమ పార్టీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తుఫాన్ వచ్చినప్పుడు ప్రశాంతత ఎలా ఉంటుందో రాబోయే రోజుల్లో రాజకీయ ప్రకంపనలు జరగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పాలకుల అరాచక పాలనపై విస్ఫోటనం ఎలా ఉంటుందో భవిష్యత్తులో ప్రజలే చూస్తారని అన్నారు. దుష్ట పరిపాలనకు ఈ సందర్భంగా తాను సవాల్ విసురుతున్నానని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు.ఓటు వేయడంతోనే ప్రజల పాత్ర ముగిసిపోదు..ఓటు వేయడంతోనే ప్రజల బాధ్యత ముగిసిపోదని, అక్కడి నుంచే ప్రజాస్వామ్యంలో వారి అసలైన పాత్ర ప్రారంభమవుతుందని విజయ సాయిరెడ్డి వ్యాఖ్యానించారు. అధికార, ప్రతిపక్షాల ఆత్మప్రశంసలు, రాజకీయ విమర్శల హోరులో నిజాలు, లెక్కలు, ప్రజల ప్రాథమిక అవసరాలు కనుమరుగవుతున్నాయని తెలిపారు. ఎవరు తప్పు చేసినా నిలదీసి ప్రశ్నించాలని అన్నారు. ప్రస్తావించారు. ఇప్పుడు బయటకు వచ్చానని.. అక్కడి నుంచి వచ్చేవారికి ఈ పార్టీ తలపు ఎప్పుడూ తెరిచే ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీలో 175కు 175 సీట్లలో పీఆర్పీ పోటీ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 26 కులాలను బీసీల నుంచి తొలగించారని. ఈ విషయం గురించి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

సంతకాలు ఫోర్జరీ చేసి రూ.147.79 కోట్ల రుణం – వైఎస్సార్సీపీ నేతపై మోసం కేసు

అమరావతి: నెల్లూరు జిల్లాలో భారీ భూ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. సంతకాలు ఫోర్జరీ చేసి తమ భూములను సెక్యూరిటీగా చూపిస్తూ రూ. 147.79 కోట్ల రుణం పొందారని బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉదయగిరి వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై పొదలకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సురేంద్రనాథ్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి బంధువులు. సురేంద్రనాథ్ రెడ్డికి విశాఖపట్నం పరవాడ మండలం లంకెలపాలెంలో సర్వే నంబరు



174/3 బీ1లో 2.89 ఎకరాల భూమి ఉంది. రాజగోపాల్ రెడ్డి ఈ ఆస్తిపత్రాలను దొంగిలించి తమ గుర్తింపు కార్డులు, ఫోర్జరీ సంతకాలతో నెల్లూరు ట్రంక్ రోడ్డులోని బ్యాంకులో మిత్రా వీడీబీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రూ.147.79 కోట్ల రుణం పొందారని సురేంద్రనాథ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తాకట్టు : తన ఆస్తిపత్రం చోరీకి గురైందని బెంగళూరు సిటీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు 2016లో ఫిర్యాదు చేసినట్లు అందులో పేర్కొన్నారు. అదే ఏడాది నవంబరు 29న పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజగోపాల్ రెడ్డి ఈ పత్రాలు తాకట్టు పెట్టినట్లు గుర్తించానని అన్నారు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్లలో ఫొటోలు, సంతకాలు, వేలిముద్రలు ఫోర్జరీ చేశారని, చెల్లుబాటయ్యే జీపీఏ వివరాలు లేవని, చిరునామాల్లో తేడాలు ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ తాకట్టు పత్రం ఆధారంగా సదరు కంపెనీ అనకాపల్లి కోర్టులో కేసు వేసిందని దీనివల్ల తన ఆస్తి హక్కులకు భంగం వాటిల్లుతోందని ఫిర్యాదులో సురేంద్ర పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి ఒరిజినల్ బ్యాంకు, రిజిస్ట్రేషన్ రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సురేంద్రనాథ్‌రెడ్డి పోలీసులను కోరారు. సంతకాలు, బయోమెట్రిక్స్‌పై ఫోరెన్సిక్ పరీక్ష జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కేసులో ఏ1గా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఏ2గా మేకపాటి శ్రీదేవి, ఏ3గా మేకపాటి అభిషేక్‌రెడ్డి, ఏ4గా మేకపాటి అభినవ్‌రెడ్డి, ఏ5గా పాపకన్ను ప్రభాకర్‌రెడ్డి, ఏ6గా రఘునాథన్‌లను చేర్చారు.

విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.11 లక్షల కోట్ల ఎంఓయూలు: కూటమి నేతలు

విశాఖపట్నం, నవంబర్ 11: విశాఖలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సందర్భంగా సదస్సు ఏర్పాట్లను మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, కూటమి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు పరిశీలించారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. సీఐఐ సదస్సు వివరాలను వెల్లడించారు. ఆర్థిక రాజధాని, సుందర నగరం విశాఖ అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగనుందని.. వరుసగా రెండోసారి ఇదే ప్రాంతంలో సదస్సు జరుగుతోందన్నారు. భారత ఉపరాష్ట్రపతితో పాటు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ సదస్సులో సుమారు రూ.11 లక్షల కోట్లకు ఎంఓయూలు జరగనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈరోజు సాయంత్రం సీఎం చంద్రబాబు విశాఖ వస్తున్నారని.. ఈరోజు జరిగే కొన్ని సమావేశాల్లో సీఎం పాల్గొంటున్నట్లు చెప్పారు.31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు.



'రామమందిర విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలి'



న్యూ ఢిల్లీ :అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం వ్యవహారంపై కాంగ్రెస్? మరోసారి విమర్శలు గుప్పించింది. ఈ కేసులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), బీజేపీ, విశ్వహిందూ పరిషత్ (వీహెచ్పీ) నేతల పాత్రపైనా విచారణ జరగాలని డిమాండ్ చేసింది. ఆలయ నిర్మాణం, నిర్వహణ, విరాళాల సేకరణ, లెక్కింపు, బ్యాంకులో జమ చేసే ప్రక్రియల్లో ఆయా సంస్థలకు చెందినవారే కీలక బాధ్యతల్లో ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. విరాళాలకు సంబంధించిన పూర్తి ఆర్థిక లెక్కలను బహిర్గతం చేయాలని, దర్యాప్తు పరిధిని విస్తరించాలని కోరారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్? చేశారు. 'ఆలయ విరాళాల లెక్కల్లో అవకతవకలు జరుగుతున్నాయని 2021లోనే అప్పటి ఖాతాల అధికారి మహిపాల్ సింగ్ గుర్తించి, ట్రస్టు ప్రతినిధులు చంపత్ రాయ్, గోపాల్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి బదులుగా ఫిర్యాదు చేసిన అధికారినే విధుల నుంచి తొలగించారు. ఇంతకుముందే అక్రమాల సమాచారం అందినప్పుడు ట్రస్టు ప్రతినిధుల పాత్రపై ఎందుకు విచారణ జరగలేదు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ, దర్యాప్తు సంస్థల నిర్ధారణ ఇంకా కీలకం. ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఇంజినీర్ దినానాథ్ వర్మ కూడా ట్రస్టు కార్యాలయంలో పనుల కోసం 40 శాతం కమీషన్ అడిగారు. దీనికి సంబంధించిన ఆడియో రికార్డింగ్ను చంపత్ రాయ్కు వినిపించిన తర్వాత తననే ప్రాజెక్టు నుంచి తొలగించారని వర్మ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఆరోపణలపై చంపత్ రాయ్ నేరుగా విచారించారా? అక్రమాల గురించి ముందే తెలిసి ఉంటే ఆయనతో పాటు అనిల్ మిశ్రా, గోపాల్ రావులను నిందితులుగా కాకుండా సాక్షులుగా ఛార్జిషీట్లో ఎందుకు చేర్చారు' అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. నిందితులకు ఆర్ఎస్ఎస్తో సంబంధాలువిరాళా ల దుర్వినియోగం కేసులో నిందితులుగా ఉన్న కొందరికి ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్తో సంబంధాలున్నాయని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రకటనలు ఇచ్చి, ఎంపిక కమిటీలు ఏర్పాటు చేసిన ట్రస్టు, కోట్లాది రూపాయల విరాళాల లెక్కింపు బాధ్యతలను మాత్రం ఎలాంటి ప్రకటనలు, ఇంటర్వ్యూలు నిర్వహించలేదని విమర్శించారు. సన్నిహితులకు ఉద్యోగాలు ఇచ్చిన వారిని కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.మోదీ, యోగి ప్రభుత్వాలపై ప్రశ్నలు2020 ఫిబ్రవరి 5న లోక్సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఏర్పాటును ప్రకటించిన విషయాన్ని జైరాం రమేశ్ గుర్తు చేశారు. ట్రస్టు సభ్యుల ఎంపికకు అనుసరించిన ప్రమాణాలు, నిర్ణయాల ప్రక్రియను ప్రజలకు వెల్లడించలేదని విమర్శించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాల్లో ప్రధాని మోదీ, ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రచారానికి ప్రాధాన్యమిచ్చారని, విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై మాత్రం మౌనంగా ఉన్నారని ఆరోపించారు. ట్రస్టు విజ్ఞప్తి మేరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (ఎస్ఐటీ) ఏర్పాటు చేసిందని ఉత్తర్ప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పిన విషయాన్నీ ప్రస్తావించారు. అయితే తొలి ఎస్ఐటీ నివేదిక ట్రస్టు ప్రతినిధులకే అందిందని, ప్రజలకు మాత్రం ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు.

దీపావళి వస్తేనే కాలుష్యం గుర్తుకొస్తోందా.. సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు..



న్యూ ఢిల్లీ :దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చడంతో దేశంలోని పలు నగరాల్లో వాయు కాలుష్యం పెరిగిందన్న ఆందోళనలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. పండుగ సమయంలో ప్రజలు టపాసులు కాలిస్తేనే కొందరికి కాలుష్యం గుర్తుకొస్తోందని వ్యాఖ్యానించారు. ఒకరోజు బాణసంచా కాల్చడం వల్ల ఏర్పడిన కాలుష్యం తొందరగానే తగ్గిపోతుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు .దీపావళి వేడుకలపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి నిషేధాలూ విధించలేదని స్పష్టం చేశారు. బుధవారం ఉత్తరప్రదేశ్లో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీపావళి వేడుకలను ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారని, పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారని తెలిపారు. దీనిపై కొందరు కాలుష్యం పెరిగిందంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఒకరోజు టపాసులు కాల్చితే కాలుష్యం గురించి మాట్లాడుతున్నారని, కానీ అవినీతి కార్యకలాపాలతో మొత్తం వ్యవస్థను కలుషితం చేసిన వారిని ఎవరూ ప్రశ్నించడం లేదని వ్యాఖ్యానించారుదీపావళి వేడుకల సమయంలో అయోధ్యలో తాను కూడా బాణసంచా కాల్చే కార్యక్రమంలో పాల్గొన్నట్లు యోగి తెలిపారు 2017కు ముందు ఉత్తరప్రదేశ్లో హోలీ, దీపావళి, విజయదశమి, జన్మాష్టమి, శివరాత్రి, క్రిస్మస్, ఈద్ వంటి పండుగలు వచ్చినప్పుడు అల్లర్లు జరిగేవని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకునే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. పండుగల సమయంలో ప్రజలు సంతోషంగా వేడుకలు జరుపుకుంటే కాలుష్యం గురించి మాట్లాడుతున్నారని, ఇతర తప్పిదాల విషయంలో మాత్రం అదే స్థాయిలో ప్రశ్నలు రావడం లేదని విమర్శించారు.

భారత మాజీ ఉప రాష్ట్రపతికి అస్వస్థత.. ఎయిమ్స్లో చికిత్స



న్యూఢిల్లీ, నవంబర్11: భారత మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీలోని నడుస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అనంతరం స్పృహ కొల్పోయారు. దీంతో సిబ్బంది వెంటనే ఆయనను పీసీఆర్ వాహనంలో ఇంటికి తరలించారు. ఆయనకు వైద్య బృందం చికిత్స అందించింది. అయితే జగదీప్ ధనకర్ ఆరోగ్యం ఆందోళనకరంగా మారింది. దీంతో ఆయనను హుటాహుటిన ఎయిమ్స్కు తరలించారు. ఆయన ఆరోగ్యంపై ఎయిమ్స్ వర్గాలు ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కార్డియాలజీ విభాగం వైద్యుల పర్యవేక్షణలో ఆయన ఉన్నారని తెలుస్తుంది

'సూపర్ పీఎంగా మారేందుకే ప్రధాని పదవిని వద్దనుకున్నారు'- సోనియా గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఎద్దేవా



న్యూఢిల్లీ:కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తన ఆత్మకథలో ప్రధాని పదవిని వద్దనుకున్నట్లు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. ప్రధాని పదవిని వద్దనుకుని ఆమె చేసిన గొప్ప త్యాగం కేవలం సూపర్ ప్రీవీగా మారడానికేనని ఎద్దేవా చేసింది. ఖూా హయాంలో ప్రధాని పదవిని వదులుకున్న సోనియా, కేబినెట్ హోదా కలిగిన నేషనల్ అడ్వైజరీ కమిటీ (చూాజ) చైర్పర్సన్ పదవిని స్వీకరించారని బీజేపీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది గుర్తు చేశారు. ఇలాంటి త్యాగాన్ని ప్రపంచంలో మరెక్కడా చూడలేమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ పదవిపై వివాదం చెలరేగడంతో ఆమె రాజీనామా చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచి వచ్చేలోపు ఆమె కనుసన్నల్లో నడిచే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం నిబంధనలను మార్చి చూాజ చైర్మన్ పదవిని లాభదాయక పదవుల జాబితా నుంచి తొలగించిందని ఆరోపించారు.

"ప్రధానమంత్రి పదవిని వదులుకుని ఆమె సూపర్ పీఎం అవ్వడం ఎంత గొప్ప త్యాగం! ప్రధానమంత్రి పదవిని వదులుకుని కేబినెట్ హోదాను స్వీకరించడం వంటి త్యాగానికి ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడా మీకు కనిపించదు. జాతీయ సలహా కమిటీ చైర్పర్సన్, అది కూడా లాభదాయకమైన కేబినెట్ హోదా. ఒక వివాదం చెలరేగడంతో సోనియా గాంధీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత ఆమె తిరిగి వచ్చేలోపే, మన్మోహన్ సింగ్ ప్రభుత్వం నిబంధనలను మార్చి, చూాజ చైర్పర్సన్ పదవిని లాభదాయక పదవుల జాబితా నుంచి తొలగించింది. సోనియా గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారు. దీనికి నిదర్శనం ఏమిటంటే 1999లో అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వం ఒక్క కోల్పోయినప్పుడు, సోనియా గాంధీ అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ని కలిశారు. రాష్ట్రపతి భవనం నుంచి బయటకు వచ్చిన ఆమె, 'మాకు 272 మంది సభ్యుల మద్దతు ఉంది' అని ప్రకటించారు. అంటే, ఆమె ప్రధానమంత్రి కావాలని ఆశించారు, కానీ మిత్రపక్షాల నుంచి ఆమెకు తగిన మద్దతు లభించలేదు."అంతేకాకుండా, దేశంలో ఎమర్జెన్సీ విధించినందుకు సంజయ్ గాంధీని నిందించడం, అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ దీనిని వ్యతిరేకించారని సోనియా గాంధీ పేర్కొనడంపైనా త్రివేది తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ గాంధీ పలు సందర్భాల్లో ఎమర్జెన్సీకి మద్దతు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. "1985లో రాజీవ్ గాంధీ చేసిన ఒక ప్రకటనలో ఆయన ఎమర్జెన్సీని వ్యతిరేకించినట్లు ఎక్కడా చెప్పలేదు. పైగా అది సరైన నిర్ణయమేనని సమర్థించుకున్నారు. ఒక విలేకరుల సమావేశంలో ఎమర్జెన్సీ విధింపు గురించి అడిగినప్పుడు రాజీవ్ గాంధీ కొంతసేపు ఆగి, అది సరైన చర్యేనని చెప్పారు. మరి, దివంగత రాజీవ్ గాంధీ చెప్పింది నిజమా? లేక సోనియా గాంధీ చెప్పింది నిజమా?" అని ఆయన ప్రశ్నించారు.అన్నా హజారే ఉద్యమం, ఆర్ఎస్ఎస్ గురించి సోనియా గాంధీ తన పుస్తకంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలపై త్రివేది స్పందించారు. "దీని గురించి పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. అందులో అనేక సాంకేతిక తప్పులు ఉన్నాయి. అన్నా హజారే ఉద్యమం 2011లో మొదలైతే పుస్తకంలో 2012 అని పేర్కొన్నారు. అలాగే, ఆర్ఎస్ఎస్ 1921లో స్థాపించారని అందులో రాశారు. కానీ, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ 1921లో స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి జైలులో ఉన్నారు. ఈ పుస్తకాన్ని రాసిన వారు సరైన పరిశోధన చేయలేదని స్పష్టమవుతోంది." అని త్రివేది పేర్కొన్నారు.

రైతులకు గుడ్?న్యూస్?- రూ.62,370 కోట్ల సబ్సిడీకి కేంద్రం ఆమోదం



న్యూ ఢిల్లీ:రబీ సీజన్?లో ఎరువుల కోసం రూ.62,370 కోట్ల సబ్సిడీకి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. అలాగే నార్త్, సౌత్ బ్లాక్?లను మ్యూజియంగా మార్చేందుకు అనుగుణంగా యుగే యుగీన్? మ్యూజియం అభివృద్ధికి రూ.3,230 కోట్లు కేటాయించేందుకు నిర్ణయించింది. నోయిడా సెక్టార్ 51 నుంచి గ్రేటర్ నోటియా సెక్టార్? 4 వరకు రూ.2,390 కోట్లతో మెట్రో రైలు మార్గం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. స్టాండ్?-అప్ ఇండియా పథకానికి, అలాగే ముద్రా యోజన కింద సూక్ష్మ యూనిట్లకు క్రెడిట్? గ్యారెంటీ ఫండ్?ను 5 సంవత్సరాలపాటు కొనసాగించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. వాటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ముద్రా రుణాలుసూక్ష్మ పరిశ్రమల కోసం ఉద్దేశించిన 'క్రెడిట్? గ్యారెంటీ ఫండ్ ఫర్ మైక్రో యూనిట్స్?' (సీజీఎఫ్?ఎంయూ) పథకాన్ని కేంద్ర కేబినెట్? మరో 5ఏళ్లపాటు పొడిగించింది. అంటే 2031 మార్చి వరకు ఈ పథకం అందుబాటులో ఉంటుంది. పీఎం ముద్ర యోజన ప్రారంభమైనప్పటి నుంచి 2026 సెప్టెంబర్? వరకు బ్యాంకులు, రుణ సంస్థలు ఏకంగా 60.36 కోట్లకుపైగా రుణాలు మంజూరు చేశాయి. వాటి మొత్తం విలువ రూ.43.34 లక్షల కోట్లు ఉంటుంది. బ్యాంకులు లేదా రుణ సంస్థలు ఇచ్చే ఈ రుణాలకు డిఫాల్ట్ (రుణాలు తిరిగి చెల్లించలేకపోవడం)? రిస్క్ లేకుండా? సీజీఎఫ్?ఎంయూ పథకం రక్షణ లభిస్తుంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో దీనికి రూ.5వేల కోట్ల మేర నిధులు కేటాయించేందుకు ఆమోదం లభించింది. దీని ద్వారా రూ.12.6 లక్షల కోట్ల విలువైన ముద్రాయోజన రుణాలకు ఊతం లభిస్తుంది. 2016 జనవరిలో ప్రారంభమైన ఈ సీజీఎఫ్?ఎంయూ అనేది ముద్ర యోజన రుణాల వృద్ధిని వేగవంతం చేయడంలో ఒక ప్రధాన ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్? పేర్కొన్నారు.స్టాండప్? ఇండియాకేంద్ర కేబినెట్ స్టాండప్? ఇండియా పథకం గడువును 2031 మార్చి 31 వరకు అంచే ఐదేళ్లపాటు పొడిగించింది. మహిళలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ)ల్లోని వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి, అలాగే వారిలో పారిశ్రామిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ పథకాన్ని ప్రారంభించారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా రానున్న 5ఏళ్లలో అదనంగా మరో 2.5 లక్షల మంది వ్యాపారవేత్తలకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. 2016 ఏప్రిల్?లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 2.75 లక్షల మందికి పైగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలకు ఈ రుణాలు అందించారు. వాణిజ్య రంగాలు లేదా వ్యవసాయ అనుబంధ రంగాల్లో సరికొత్త గ్రీన్?ఫీల్డ్? సంస్థలను స్థాపించడానికి గాను, ప్రతి షెడ్యూల్డ్? కమర్షియల్? బ్యాంకు శాఖ నుంచి కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ లబ్ధిదారునికి, రూ.1 కోటి వరకు రుణాలు అందించడమే లక్ష్యంగా ఈ స్టాండప్? ఇండియా పథకం పనిచేస్తుంది. తక్కువ వడ్డీకి ఇచ్చే ఈ రుణాలకు గరిష్ఠంగా 18 నెలల వరకు మారటోరియం పీరియడ్ ఉంటుంది. అయితే ఈ రుణాలను 7 సంవత్సరాల్లోపు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణ మొత్తంలో 85 శాతానికి క్రెడిట్ గ్యారెంటీ లభిస్తుంది. దీని ప్రామాణిక గ్యారెంటీ ఫీజు 0.50 శాతంగా ఉంటుంది.

అజిత్ దోవల్కు అమెరికా సమన్లు!



న్యూఢిల్లీ: ఉగ్రవాది గుర్పత్వంత్ సింగ్ పన్నూ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో భారత ప్రభుత్వానికి అమెరికా విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. పన్నూ ఈ కేసులో ప్రతివాదులుగా జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్(రా) మాజీ అధిపతి సమంత్ గోయల్తోపాటు పలువురు భారతీయ అధికారుల పేర్లను పేర్కొన్నాడు. తద్వారా వీరందరికీ అమెరికా సమన్లు జారీ చేసినట్లయ్యింది. గత నెల 9వ తేదీన సదరు సమన్లను అమెరికా విదేశాంగశాఖ.. వాషింగ్టన్లోని భారతీయ రాయబార కార్యాలయానికి పంపించింది. గుర్పత్వంత్ సింగ్కు అమెరికా పౌరసత్వం ఉంది. తనను హత్య చేయించటానికి భారత ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపిస్తూ గతంలో ఆయన కేసు దాఖలు చేశాడు. నిఖిల్గుప్తా అనే భారతీయుడిని ఈ మేరకు నియమించారని పేర్కొన్నాడు. గత నెల 9వ తేదీన సదరు సమన్లను అమెరికా విదేశాంగశాఖ.. వాషింగ్టన్లోని భారతీయ రాయబార కార్యాలయానికి పంపించింది. గుర్పత్వంత్ సింగ్కు అమెరికా పౌరసత్వం ఉంది. ఈ కేసులో అమెరికాలో పోలీసులు దర్యాప్తు జరిపారు. ఈ క్రమంలో నిఖిల్గుప్తా 2023 జూన్లో చెక్ రిపబ్లిక్లోని ప్రేగ్లో అరెస్టయ్యాడు. అతడిని ఆ దేశం అమెరికాకు అప్పగించింది. కాగా, భారతీయ అధికారులకు అమెరికా సమన్లు జారీ చేయటాన్ని భారత విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది.

కశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పులు.. ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు



జమ్మూకశ్మీర్: జమ్మూకశ్మీర్లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు బుధవారం కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు గాయపడ్డారు. కుల్గాం జిల్లాలోని సీఆర్పీఎఫ్ చెక్పాయింట్ వద్ద ఈ ఘటన జరిగింది. టెర్రరిస్టులు బైకులపై చెక్పాయింట్ వద్దకు వచ్చి జవాన్లపై కాల్పులు జరిపి పారిపోయారు. జవాన్లలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన బలగాలు.. వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి.అలాగే క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూటీఆర్) కూడా ఘటనా స్థలానికి చేరుకున్నాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నాయి. పారిపోయిన ఉగ్రవాదుల కోసం గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. చెక్ పాయింట్ ప్రాంతంలో భద్రతను పూర్తిగా కట్టుదిట్టం చేశారు. ఆ ప్రాంతంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు- ఫారం 6లో మార్పు పిటిషన్లపై విచారణ



న్యూ ఢిల్లీ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు సుప్రీంకోర్టు 10 రోజుల గడువు ఇచ్చింది. ఎస్ఐఆర్ చట్ట నిబంధనలకు అనుగుణంగానే చేపట్టామని, ఈ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన అఫిడవిట్లో పేర్కొంది. మరోవైపు, బిహార్లో ఎస్ఐఆర్ సందర్భంగా ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారన్న ఆరోపణలపై దాఖలైన తాజా పిటిషన్పైనా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్మాల్యా బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల సంఘం సోమవారం రాత్రి దాఖలు చేసిన అఫిడవిట్పై పది రోజుల్లోగా ప్రత్యుత్తర అఫిడవిట్ సమర్పించాలని తొలి పిటిషనర్ రాకేశ్ కుమార్ సింగ్ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ను ఆదేశించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలు దోలా సేన్ దాఖలు చేసిన మరో పిటిషన్పై ఎన్నికల సంఘం, ఇతర సంబంధిత పక్షాలకు కూడా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ఫారం-6లో మార్పులపై వివాదంబిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారం-6లో మార్పులు చేశారంటూ దోలా సేన్ తన పిటిషన్లో ఆరోపించారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఫారం-6లో చేసిన మార్పులకు సుప్రీంకోర్టు ఆమోదం ఉందని ఎన్నికల సంఘం తప్పుగా పేర్కొంటోందని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని తన 248 పేజీల అఫిడవిట్లో స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం విచారకరమని పేర్కొంది.ఎస్ఐఆర్కు చట్టబద్ధత ఉందన్న ఈసీప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్తో పాటు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈసీ తన వైఖరిని వెల్లడించింది. ఎస్ఐఆర్ నిర్వహణకు చట్టపరమైన అధికారం ఉందని, సంబంధిత ఉత్తర్వులకు ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని అఫిడవిట్లో పేర్కొంది. ఈ అఫిడవిట్ను కోర్టులో దాఖలు చేయడానికి కూడా ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఉప ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేతురు తరఫున ఈ సమాధానాన్ని దాఖలు చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email:prajaabalamnews@gmail.com